

## విద్యార్థుల ఎదుగుదలే ఉపాధ్యాయుడి లక్ష్యం

- అజ్ఞానమనే అంధకారాన్ని పారదోలేది ఉపాధ్యాయుడు
- విద్యా కుసుమాలను దేశానికి అందిస్తున్న ఉపాధ్యాయులు
- తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదే
- ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు సన్మానం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

మంగళవారం 05, సెప్టెంబర్ 2023 16 పేజీలు


# చెదిరిపోయిన.. చారిత్రక జ్ఞాపకం



### ప్రసాద పథకం శిలాఫలకం ఎక్కడ..?

- దేశ ప్రథమపౌరురాలికి అవమానం
- దేవస్థాన అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం
- టూరిజం అధికారులదే బాధ్యత అంటున్న ఈవో రమాదేవి
- అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

**భద్రాచలం, ప్రభాతవార్త :**
శ్రీ సీతారామస్వామి ఆలయ ప్రాంగణంలోని చిత్రకూట మండపం సాక్షిగా చారిత్రక జ్ఞాపకం చెదిరిపోయింది. సాక్షాత్తూ రాష్ట్రపతి ఆవిష్కరించిన శిలాఫలకం కనుమరుగవడం కలకలం రేపుతోంది. ప్రసాద పథకం భవన సముదాయానికి దేశ ప్రథమ పౌరురాలు చేతులు మీదుగా వేసిన శిలాఫలకం ఎక్కడ అన్న ప్రశ్నలకు అధికారుల బిత్తర చూపులే సమాధానమవుతున్నాయి. రాష్ట్రపతి పర్యటనకు గుర్తుగా శిలాఫలకం రక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అధికారగణం చేష్టలుడిగి చూస్తుండగా 8నెలలకే ఆ ఫలకానికి నూరేళ్లు నిండిపోయాయి. రాష్ట్రపతిని అవమానపరచడం మాట ఎలా ఉన్నా ఇంతటి నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు అప్పుడే కహానీలు అల్లడం ఆరంభించేశారు. ఏదైమైనప్పటికీ ఈ ఘటనపై భక్తులు, ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు.



2 లో..



2వ పేజీలో...

### మున్నేరు ఆర్‌సీసీ గోడల నిర్మాణానికి..

# రూ.690 కోట్లు మంజూరు

- ఇళ్లకు ఇబ్బంది లేకుండా రివర్ బెడ్ నిర్మాణం
- 33అడుగుల పైన ఆర్‌సీసీ రక్షణ గోడలు
- మున్నేరులో బోటింగ్‌కూ ఏర్పాట్లు
- కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం
- నాలుగేళ్ల కాలంలో ఖమ్మంకు రూ.2వేల కోట్ల నిధులు
- సీఎం కేసీఆర్ రుణం ఎప్పటికీ తీర్చుకోలేం
- మీడియాతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
మున్నేరు వరద ముంపు నుండి లోతట్టు ప్రాంతాల ప్రజలను కాపాడుకునేందుకు శాశ్వత ప్రాతిపదికన మున్నేరుకు ఇరువైపులా రక్షణ గోడల నిర్మాణానికి ముందడుగు పడిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఎనిమిది కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఆర్‌సీసీ రక్షణ గోడలకు ప్రభుత్వం రూ.690 కోట్లు మంజూరు చేసిందని ప్రకటించారు. సమీప ప్రాంతాల ఇళ్లకు ఎటువంటి నష్టమూ లేకుండా సీసీ వాల్ రివర్‌బెడ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మున్నేరులో నీరు ప్రవహించే సమయంలో నగర ప్రజల ఆహ్లాదం కోసం బోటింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. మరో రూ.180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి కూడా ప్రణాళిక సిద్ధమైందని తెలిపారు. తన జీవితంలో సంతృప్తి తగ్గ విషయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ, పురపాలక శాఖమంత్రి కేటీఆర్‌లు అభివృద్ధిలో ఖమ్మంను ఆదర్శంగా తీసుకోమని చెప్పడం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విధంగా అజయ్ నా కొడుకు లాంటి వాడు అన్న మాటకు నిదర్శనం ఈ అభివృద్ధి పనులే అని అన్నారు. అడిగిందే తడువుగా ఇన్ని నిధులు



9వ పేజీలో...

### వచ్చిన ఫిర్యాదులను, దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్



16వ పేజీలో...

### డాక్టర్ల నిర్లక్ష్యంతో మరో శిశువు మృతి




# చెదిరిపోయిన చారిత్రక జ్ఞాపకం

**(మొదటి పేజీ తరువాయి..)**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో సాక్ష్యాత్తు భారతదేశ ప్రథమ పౌరురాలు అయిన రాష్ట్రపతి ద్రౌపతిముర్మ్ముకు ఘోర అవమానం జరిగినట్లుగా ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంఘటన చోటుచేసుకుంది. గత సంవత్సరం డిశంబర్ 28వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్మ్ము భద్రాద్రికొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న సంగతి విధితమే. భారతదేశంలోను దేవాలయాల అభివృద్దిలో భాగంగా 2014 -2015వ సంవత్సరంలో ప్రారంభించిన ప్రసాద్ పథకం కింద శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయానికి అనుబందంగా మొదటి విడతగా రూ.41.38కోట్ల నిధులను కేటాయించడం జరిగింది. ఈ నిధులకు సంబంధించి రాష్ట్రపతి గత సంవత్సరం డిశంబర్ 28వ తారీఖున శ్రీసీతారామస్వామివారిని దర్శించుకుని అనంతరం స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని చిత్రకూట మండపం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసౌందరరాజన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సత్యవతిరాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, జిల్లాలోని ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం యావత్తు అధికారులు రాష్ట్రపతి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేశారు. ఇంత దిగ్విజయంగా భద్రాద్రి చరిత్రలోనే మరిచిపోని విధంగా కొనసాగిన ఈ పర్యటనను ఇప్పటికి భద్రాద్రి జిల్లా ప్రజల కళ్ళ ముందు కొనియాడుతూనే ఉంది. కానీ సాక్షాత్తు దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి చేతులమీదుగా ప్రారంభించిన



శిలాఫలకం నుండి నేమ్ ప్లేట్‌ను తొలగించి ఖాళీ శిలాఫలకం దిమ్మను అలంకరణప్రాయంగా ఉంచడంపై ప్రజాప్రతినిధులు, భక్తులు దేవస్థానం అధికారులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక పార్టీకి సంబంధించిన ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు ఏర్పాటు చేసిన శిలాఫలకాలను తరువాత సమయంలో అధికారంలోకి వచ్చిన మరొక పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు తొలగించడం చూశాము. కానీ విచిత్రంగా భారతదేశంలో ఎక్కడా జరగని విధంగా ఒక దేశ ప్రథమ పౌరురాలు ఆవిష్కరించిన శిలాఫలకంపై నేమ్‌ప్లేట్‌ను తొలగించడం ద్వారా దేశ ప్రథమపౌరురాలికి అవమానం కలిగినట్లుగా ప్రజాప్రతినిధులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి విడ్డూరాన్ని మొట్టమొదటిసారిగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం వద్దనే చూశామని ముక్కున వ్రేలేసుకుంటున్నారు. వారి దేవస్థానంలోనే జరిగిందని ప్రజాప్రతినిధులు ఎద్దేవా చేస్తున్నారు.

**-టూరిజం అధికారులదే బాధ్యత అంటున్న ఈవో రమాదేవి**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో దేశప్రథమ పౌరురాలి చేతులమీదుగా ప్రారంభించిన శిలాఫలకం తొలగింపుపై స్థానిక దేవస్థానం కార్యనిర్వహణాధికారి రమాదేవిని ప్రభాతవార్త వివరణ కోరగా ... రాష్ట్రపతి పర్యటన సందర్భంలో తాను భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా రాలేదని, నేను గత 6 నెలల క్రితం నుండే స్వామి వారి ఆలయంలో కార్యనిర్వహణాదికారిగా పనిచేస్తున్నానని తెలియజేశారు. జరిగిన సంఘటనపై ఇటీవల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పర్యటన ఉంటుందనే నేపథ్యంలో పూర్తి వివరాలు సేకరించినట్లు తెలిపారు. తాను సేకరించిన వివరాల ప్రకారం శిలాఫలకం హిందీ బాషాలో ముద్రించబడిందని, తెలుగు, ఆంగ్లం, హిందీ వంటి మూడు భాషలలో శిలాఫలకం తయారు చేయిస్తామని టూరిజం అదికారులు శిలాఫలకం తీసుకుని వెళ్ళారని, కానీ ఇంతవరకు ఆ శిలాఫలకాన్ని తిరిగి దేవస్థానం అధికారులకు అప్పగించలేదని తెలియజేశారు. కేంద్రమంత్రివర్యుల పర్యటన నేపథ్యంలో శిలాఫలకంపై టూరిజం ఎం.డీను అడగగా శిలాఫలకం తయారు చేసే పనిలో నిమగ్నమై ఉన్నామని, త్వరలో ఎక్కడ ఏర్పాటు చేసేది చెప్తారని అన్నారు. దీనిని బట్టి ఒక దేశప్రథమ పౌరురాలి చేతులమీదుగా ఆవిష్కరించిన శిలాఫలకం తొలగించడమే కాక గత 8 నెలల కాలం వ్యవధి కావస్తున్నా నేటికి శిలాఫలకం పునఃరుద్దరించకపోవడంపై ప్రజాప్రతినిధులు, భద్రాద్రి ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం వంటి గ్రామపంచాయతీలో దేశ అత్యుత్తమ వ్యక్తి పర్యటించిందంటే ఆ కీర్తి ఎప్పటికి భద్రాచలం చరిత్రలో నిలిచిపోతుంది. ఇటువంటి పర్యటనలను, అభివృద్ధి పథకాల గురించి తెలియజేసే ఆనవాళ్ళు కలిగిన శిలాఫలకాలను తొలగించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**-అధికారుల పనితీరుపై మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి ఆగ్రహం**

సాక్షాత్తు దేశప్రథమపౌరురాలు చేతులమీదుగా ప్రారంభించిన శిలాఫలకం తొలగింపుపై బిజేపీ రాష్ట్ర



నాయకురాలు, నియోజకవర్గ ఇంచార్జ్ కుంజా సత్యవతి స్పందిస్తూ .. ఇది రాష్ట్ర ప్రభుత్వ కుట్రనా .. లేకా అధికారుల నిర్లక్ష్యమా ..? సందేహం వ్యక్తం చేశారు. ఒక గిరిజన మహిళకు రాష్ట్రపతిగా అరుదైన గౌరవం బిజేపీ ప్రభుత్వంలోనే దక్కిందని, అటువంటి గిరిజన తెగ నుండి అత్యున్నత హోదాలో ఉన్న దేశ ప్రథమ పౌరురాలి చేతులమీదుగా ఆవిష్కరించిన శిలాఫలకం తొలగించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు. ఎవరి ఆదేశాల మేరకు శిలాఫలకంను తొలగించారని దేవస్థానం అధికారులపై మండిపడ్డారు. తక్షణమే శిలాఫలకం ఏర్పాటు చేసి, చేసిన తప్పిదానికి సంజాయిషి ఇవ్వాలని అధికారులను హెచ్చరించారు.

**-రాష్ట్రపతి ఆవిష్కరించిన శిలాఫలకం తొలగింపుపై న్యాయవిచారణ జరిపించాలి**

**-బిజేపీ రాష్ట్ర నాయకులు కన్నెదారి వరప్రసాద్**



గత సంవత్సరం డిశంబర్ 28వ తారీఖున రాష్ట్రపతి ద్రౌపతిముర్మ్ము చేతులమీదుగా ఆవిష్కరించిన శిలాఫలకం తొలగించడం అంటే సాక్షాత్తు దేశ ప్రథమ పౌరురాలిని అవమానించడమేనని, ఇది ముమ్మాటికి క్షమించరాని నేరమని, బీజేపీ రాష్ట్ర నాయకులు కన్నెదారి వరప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యకు పూనుకున్న వారికి కఠిన చర్యలు తీసుకుని తక్షణమే శిలాఫలకం పునఃరుద్దరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# విద్యార్థుల ఎదుగుదలే ఉపాధ్యాయుడి లక్ష్యం

**ఖమ్మం, ప్రభాతవార్త :**

తల్లిలా లాలిస్తాడు తండ్రిలా రక్షిస్తాడు. మిత్రునిలా చేరదీస్తాడు. వృత్తిపరమైన జీవితాన్ని విద్యార్థులకు అంకితం చేస్తాడు. తల్లిదండ్రుల తరువాత స్థానం గురవులది. ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్ది తను మాత్రం అదే స్థాయిలో ఉంటాడు. శిష్యులు ఉన్నత స్థాయికి ఎదగడం చూసి ఆనందిస్తాడు. అజ్ఞానమనే అంధకారాన్ని పారదోలి విజ్ఞానమనే వెలుగులను నింపుతాడు. పిల్లలకు జ్ఞానమనే జలాన్ని పోస్తూ విజ్ఞానమనే విరులను విరులెత్తిస్తాడు. క్రమశిక్షణలో నడిపిస్తూ భావిభారత పౌరులుగా తయారు చేస్తాడు ఉపాధ్యాయుడు. నేటి సమాజంలో రోజు రోజుకు విద్య ప్రాముఖ్యత పెరుగుతుండడంతో అదే స్థాయిలో ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యత కూడా పెరుగుతుంది.

సమాజానికి, దేశానికి ఉపయోగపడే మేధావులను విద్యావంతులను తయారు చేయడం వెనుక ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిది. ఓ శాస్త్రవేత్తగా, డాక్టర్, ఇంజనీర్, న్యాయవాది, ప్రజాప్రతినిధితో పాటు వివిధ రంగాలలో ప్రతి ఒక్కరు రాణిస్తున్నారంటే వెనుకాల విద్యాబోధన చేసిన గురువులనేది గుర్తించాలి. ఈ క్రమంలోనే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తూ ఉపాధ్యాయ వృత్తి విలువలను గురువుల కృషిని గుర్తు చేసుకుంటారు. సర్వీస్ కాలంలో వేలాది మంది శిష్యులను సంపాదించుకునే భాగ్యం గురువులకు మాత్రమే దక్కుతుంది. తరగతి గదులలో విద్యార్థులతో స్నేహభావంతో మెలుగుతూ విద్యాబుద్దులు నేర్పి వారి ఉన్నతిని కాంక్షించేది ఉపాధ్యాయులే. విద్య అనేది ఒక ఆయుధం లాంటిదని నెల్సన్ మండేలా పేర్కొన్న విషయాన్ని రుజువు చేయడంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక శ్రద్ద కనబరుస్తున్నారనేది అందరికీ తెలిసిందే. వేలాది విద్యా కుసుమాలను దేశానికి అందిస్తున్న ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. విద్యావేత్త, తత్వవేత్తగా పేరొంది ఉపాధ్యాయ వృత్తి నుండి



అంచెలంచెలుగా భారత రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. నేటికీ ఎంతో మంది ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతున్నారు. 1962 నుండి 1967 వరకు దేశ రెండవ రాష్ట్రపతిగా పనిచేశారు సర్వేపల్లి. 1952 నుండి 1962 వరకు ఉప రాష్ట్రపతిగా పనిచేశారు. 1946లో ఏర్పడిన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా పనిచేశారు. 1949లో దేశంలో ఉన్నత విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అధ్యక్షుడిగా పనిచేశారు సర్వేపల్లి రాధాకృష్ణన్. రాష్ట్రపతిగా పదవీ భాధ్యతలు చేపట్టిన అనంతరం కొందరు శిష్యులు, మిత్రులు ఆయన వద్దకు వెళ్లి పుట్టిన రోజు జరుపుకోవాలని సర్వేపల్లిని కోరారు. పుట్టిన రోజును జరుపుకునే బదులు తాను జన్మించిన రోజున ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటే బాగుంటుందని. అందుకు నేను గర్విస్తానని సర్వేపల్లి పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల తన ప్రేమను చాటుకున్నారు. అప్పటి నుండి ఆయన జన్మించిన రోజును సెప్టెంబర్ 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానిస్తారు. ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యతను తెలియ జేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలు, ఆశయాలను, లక్ష్యాలను గుర్తు చేసుకుంటారు. ప్రతి ఒక్కరూ సర్వేపల్లిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచిస్తారు. పండుగ వాతావరణంలో విద్యా సంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపు కుంటారు. 1888, సెప్టెంబర్ 5న తమిళనాడు రాష్ట్రంలోని తిరుత్తణి గ్రామంలో సర్వేపల్లి జన్మించారు. భార్య శివకామి, తల్లి సీతమ్మ, తండ్రి వీరస్వామి. మద్రాస్ క్రిస్టియన్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1906లో మద్రాస్ యూనివర్సిటీలో ఎంఎ ఫిలాసఫీ పూర్తి చేసి తత్వవేత్తగా పేరొందాడు. ఇండియన్ ఫిలాసఫీ మీద అధ్యయనం చేశారు. 1962 నుండి ఆయన పుట్టిన రోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలు ఆయనను ఎంతగానో ఆకర్షించాయి. 1918లో ప్రొఫెసర్ ఆఫ్ ఫిలాసఫీ మైసూర్ యూనివర్సిటీలో పనిచేసే టప్పుడు సర్వేపల్లి ఎన్నో రచనలు చేశారు. 1931 నుండి 1936 వరకు ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేశారు. 1946 నుండి 1952 వరకు ఐక్యరాజ్యసమితిలో భాగమైన యునెస్కో లో స్వదేశం తరపున ప్రతినిధిగా పనిచేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1954లో భారతరత్న అవార్డును అందజేసింది. మరెన్నో అవార్డులను అందుకున్నారు. 15 సార్లు నోబెల్ సాహిత్య బహుమతులు, 11 సార్లు నోబల్ శాంతి బహుమతులను సర్వేపల్లి అందుకున్నారు. రాధాకృష్ణన్ తనకు కృష్ణుడుతో సమానమని జాతిపిత మహాత్మా గాంధీ పేర్కొనగా తనకు ఉపాధ్యాయుడు అని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేర్కొన్నారు. భారత రాష్ట్రపతిగా 11 దేశాల్లో పర్యటించి ఆయా దేశాల అధ్యక్షులతో వర్తక వాణిజ్య తదితర సంబంధాలపై చర్చించారు. అమెరికా, రష్యా దేశాల్లో పర్యటించి దేశాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి అందరికీ ఆదర్శప్రాయుడు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానంతో పాటు విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేస్తారు. దేశానికి విశిష్ట సేవలందించిన రాధాకృష్ణన్ 17 ఏప్రిల్, 1975లో తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో తుది శ్వాస విడిచారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన రాధాకృష్ణన్ సేవలను, ఆశయాలు, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం నేటి సమాజంలో ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఎంతైనా ఉంది.

# మున్నేరు ఆర్‌సీసీ గోడల నిర్మాణానికి రూ.690కోట్లు మంజూరు

**(మొదటి పేజీ తరువాయి..)**

మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. నాలుగేళ్ళ కాలం మంత్రిగా పనిచేసే అవకాశం దక్కిందని, ఈ నాలుగేళ్ళల్లో రూ.2వేల కోట్లు ఖమ్మం అభివృద్ధికి ఖర్చు చేశామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే ప్రేమా, అభిమానం కురిపించాలని కోరారు. ఈనెల 14న తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు 85వ పుట్టిన రోజు, మమత ఆసుపత్రి స్థాపించి 25 ఏళ్ల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మమత ఆసుపత్రి ప్రాంగణంలో సిల్వర్ జూబ్లీ బ్లాక్‌ను హరీష్‌రావు ప్రారంభిస్తారని, అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభిస్తారని తెలియజేశారు.

# రోజుకు 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి తీయాలి

## 2.05 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయాలి

*సత్తుపల్లి,సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*



రాష్ట్రంలో ప్రజలకు పెరుగుతున్న రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగినంత బొగ్గును ఉత్పత్తి చేసి ఇవ్వడం మన బాధ్యత అని ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పతి తీయాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ సమీక్షా సమావేశంలో వివరించారు. సత్తుపల్లి జీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన వీసీ కాన్ఫిరెన్స్‌లో ఎండి తెలిపిన వివరాలను జీఎం క్యాంపు కార్యాలయం సోమవారం పత్రికలకు విడుదల చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి 5 నెలల కాలంలో మెరుగైన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించి లక్ష సాధన దిశగా ముందుకు వెళ్తున్నామని ఆయన అన్నారు. సింగరేణిలోని మొత్తం 12 ఏరియాల్లో కొత్తగూడెం, మణుగూరు, రామగుండం -1, రామంగుండం -2, రామగుండం - 3 ఏరియాల పనితీరు బావుందని ఎండి శ్ధర్ ప్రశంసించారు. అలాగే ఇతర ఏరియాలలో కూడా లక్ష్యాల మేర ఉత్పత్తిని సాధించాలని ఆయన ఆదేశించారు. సింగరేణి ఉద్యోగులకు నెల రోజులలో రూ. 1726 కోట్ల వేజ్ బోర్డు ఏరియర్స్, రూ. 700 కోట్లు లాభాల వాట,

దీపావళి బోనస్ రూ. 300 కోట్లు చెల్లించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని వీటన్నంటికి కలిపి మొత్తం రూ. 2800 కోట్లు చెల్లింపులు చేయనున్నామని ఆయన వెల్లడించారు. సగటున ఒకొక్క కార్మికుడికి సుమారు రూ. 6. 5 లక్షలు అందుకోనున్నారని ఎండి శ్రీధర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, ఎస్‌ఓ -2 జీఎం కోటి రెడ్డి, జేవీఆర్, కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎస్. వెంకటాచారి, ఎంవి. నర్సింహారావు, శ్రీ రమేష్ జీవో వికె - 7, రవీంధర్ 5 ఇంక్‌లైన్ , విఇ రమణారావు, కిష్టారం ఓసి డిజిఎం యోహాన్, డిజిఎం సర్వే సధానందం,మేనేజర్ ఐటి శేషశ్రీ, ఎస్టేట్ ఆఫీసర్ థావుర్యాలు పాల్గొన్నారు.

## సత్తుపల్లి రేంజర్‌గా స్నేహలత



*సత్తుపల్లి,సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

సత్తుపల్లి ఫారెస్టు రేంజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు జనరల్ బధిలీల్లో భాగంగా ఉన్నతాధికారులు బధిలీ చేయడంతో ఖాళీ ఏర్పడింది. ఈ స్థానంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక ఫారెస్టు రేంజ్ ఆఫీసర్‌గా ప నిచేస్తున్న పి.స్నేహలతను ఉన్నతాధికారులు సత్తుపల్లి రేంజ్ ఆఫీసర్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం స్నేహలత రేంజ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. సత్తుపల్లి ఫారెస్టు రేంజ్ ఆఫీసర్‌గా వెంకటేశ్వర్లు దాదాపు 7 సంవత్సరాలు విధులు నిర్వహించారు. ఈయనను హెడ్‌ఆఫీస్‌కు ఎటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు బధిలీ చేశారు.

## IIవ వేజ్ బోర్డు ఏరియర్స్ ఒకే సారి చెల్లించాలి : ఏఐటియూసీ



*సత్తుపల్లి,సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

ఏఐటియూసీ సెంట్రల్ కౌన్సిల్ ఇచ్చిన ఆదేశాల మేరకు 11 వేజ్ బోర్డు 23 నెలల ఏరియర్స్ సింగరేణి యాజమాన్యం ఒకే దఫాలో చెల్లించాలని జేవీఆర్ ఓసీ పిఓ వెంకటాచారికి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ , వైఎస్ ప్రెసిడెంట్ ధార భీమయ్యల ఆధ్వర్యంలో సోమవారం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా అసిస్టెంట్ కార్యదర్శి సూర్య ప్రకాష్, ఏరియా బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి భరణి, బ్రాంచ్ కోశాదికారి దమ్మలపాటి నర్సింహారావు , జేజేవీఆర్ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి బరిగెల శేఖర్, కిష్టారం ఓసీ ఫిట్ కార్యదర్శి కిషోర్ కుమార్, బ్రాంచ్ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి నాగేశ్వరరావు, ఇతర ఇంచార్జిలు సుధాకర్, మోతీలాల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కురుముల జీవితాలలో వెలుగులు

### 12 యూనిట్లు గొర్లు పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు



*సత్తుపల్లి,సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ సారధ్యంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో గొల్లకురుములు ఆర్థికంకగా బలోపేతమై వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో 12 యూనిట్లను మండల ప్రజా ప్రతినిధులు సోమవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. కిష్టారం గ్రామంలో 49 యూనిట్లు గొర్రెలు మంజూరు కాగా, సోమవారం 12 యూనిట్లను లబ్ది దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరారవు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్రావు, జెడ్పిటీసీ రామారావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపిటీసీ పాలకుర్తి సునిత రాజు, సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు కొడిమెల అప్పారావు, మాచినేని నరేంద్ర, రమేష్, పత్తిపాటి విజయ్, వెటర్నరీ డా. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విక్టరీ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

*నడిగూడెం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన కలకొండ గోపాలస్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా జీఎన్‌సి విక్టరీ ఫౌండేషన్ ముందుకు వచ్చి మృతుని కుటుంబ సభ్యులకు సోమవారం ఆర్థిక సహాయం అ ంద జేసింది. ఫౌండేషన్ చైర్మన్ వెంకట్‌గౌడ్ రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు విక్టరీ ఫౌండేషన్ ఎల ్లప్పుడూ సహకరిస్తుందన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్య ంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెంకట్ తెలిపారు. మృతుడు గోపాలస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నందిగామ రామారావు, పోలంపల్లి నర్సింహరావు, సాల్మన్, ఉప్పలయ్య, ఏసు, రాజు, నవీన్, జొన్నలగడ్డ వీరగోవిందు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయికి ఎంపిక


*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 4:*

అనుముల మండల పరిధిలోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల అండర్-14, 17 బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపికను సోమవారం హాలియా మున్సిపాలిటీలోని అకాంక్ష ప్లేవే పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ అధ్వర్యంలో జట్ల ఎంపికను నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు డివిజన్ స్థాయికి ఎంపిక చేసినట్లు పీడీ కొడుమూరు వెంకట్‌రాంరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు మోదాల రవీందర్, మహ్మద్ కరీం, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు డొమినిక్, పీఈటీలు రమేష్, అవుల చంద్రశేఖర్, రాంబాబు, రాము, నరేష్, మంగ్యానాయక్, పరమేష్, అన్వర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అవార్డు గ్రహీత రిటైర్డ్ కానిస్టేబుల్ మృతి

*మణుగూరు క్రైమ్,సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో రిటైర్డ్ కానిస్టేబుల్ సయ్యద్ రహమతుల్లా హుస్సేన్(75) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో తన నివాసంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రిటైర్డ్ పోలీస్ యూనియన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, సభ్యులు,తోటి ఉద్యోగులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడు హుస్సేన్ ఆగస్టు 2006లో ఉత్తమ సేవలకు గాను బెస్ట్ కానిస్టేబుల్ ప్రశంసా పత్రాన్ని అందుకోవడంతో పాటు అనేక అవార్డ్‌లు అందుకున్నారు. మృతుడికి భార్య,6గురు పిల్లలు ఉన్నారు.

## డెంగ్యూతో చిన్నారి మృతి

*మణుగూరు,సెప్టెంబర్04,ప్రభాతవార్త.*



డెంగ్యూతో చిన్నారి మృతిచెందిన ఘటన సోమవారం మణుగూరులోని గుట్టమల్లారంలో జరిగింది.స్థానికులు కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇరపా సురేష్ కూతురు లాస్య(8)వారం రోజులుగా జ్వరంతో బాధపడుతోంది.చిన్నారిని వైద్యం కోసం మణుగూరులోని 100పడకల ఆసుపత్రికి తీసుకెళ్ళగా అప్పటికే పరిస్థితి విషమించి,ప్లేట్‌లెట్స్ పడిపోయి చికిత్స నిర్వహిస్తున్న క్రమంలోనే మృతి చెందిందన్నారు.

## ఎఫ్‌డీఎఫ్ ఆకస్మిక తనిఖీ. రూ.2 లక్షల కలప స్వాధీనం



*ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:*

ఇల్లెందు మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో అటవీ అధికారులు అకస్మాత్తుగా తనిఖీ చేయగా 76 దుంగలను స్వాధీనం పర్చుకోవడం జరిగింది. వీటి విలువ రూ.2.5 లక్షలు ఉంటుంది. అటవీ అధికారుల హస్తం లేనిదే ఇంత విలువైన కలప దుండగులు స్వాధీన చేసుకోలేరని అటవీ అధికారుల వల్లే నాటినవి నాశనం చేస్తున్నట్లు తెలుస్తుంది. కొద్ది మంది అటవీ అధికారులు దుండగులతో హస్తాం కలిపి పక్క జిల్లాలో నుంచి మరో జిల్లాకు భారీ ఎత్తున కలపను రవాణా చేస్తున్నారు. ఈ కలప పక్క జిల్లా అయినటువంటి మహబూబాబాద్ పాకాల కొత్తగూడెం, గంగారం మండలంలోని పలు ప్రాంతాల నుంచి తరలించినట్లు పక్కా సమాచారంతో అటవీ అధికారులు నిఘా వేసి కలపను స్వాధీన పర్చుకోవడం జరిగింది. పూర్తి వైఫల్యం అటవీ అధికారులదేనని బహిర్గతం అవుతుంది. ఇకనైనా పై అధికారులు స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పక్క జిల్లాల నుంచి మరో జిల్లాలో వరకు తరలిస్తున్నారంటే ఆ జిల్లా నుంచి ఆ అధికారి జోక్యం లేనిదే పక్క జిల్లాలకు అంత విలువ చేసే కలప రవాణా కాదని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమాచారాన్ని ఇల్లెందు ఎఫ్‌డీవో వెంకన్న పక్కా సమాచారంతో కలపను స్వాధీన పర్చుకోవడం జరిగింది.

## కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

ఏళ్ల తరబడి కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులు ఎదురు చూస్తున్నందున ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ కోరారు. ధరఖాస్తులు చేసి కార్డుల కోసం అర్హులు ఎదురు చూస్తున్నారన్నారు. తెల్ల రేషన్ కార్డులు కొత్తగా ఇవ్వకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరఖాస్తులు ఆన్‌లైన్ చేయడానికే పరిమితమయ్యాయన్నారు. ఎంతో మంది పేదలు రూపాయి కిలోబియ్యానికి దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ధరఖాస్తులు చేసుకున్న వారందరికీ కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని సుధీర్ కోరారు.




## నడికుడి గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

-సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నడికుడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నడికుడి, నందులచెలక, రామూర్తిగుంపు, తదితర గ్రామాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, సమస్యలను పరిష్కరించాలంటూ సీపీయం పార్టీ ఆధ్వర్యంలో నడికుడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం నాయకులు, గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. నడికుడి గ్రామానికి త్రాగునీటి సమస్య ఉందని, గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్ కాలిపోవడంతో ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. నందులచెలక గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్‌లు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆ గ్రామంలో కూడా ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. రామ్మూర్తి గుంపుకు రహదారి సౌకర్యం కల్పించాలంటూ వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సోయం కృష్ణమూర్తి, ఎస్.ముద్దిరాజు, తెల్లం రామ్మూర్తి, కుర్సం వెంకటేశ్వర్లు, మడకం రత్నకుమార్, చందు, అశోక్‌కుమార్, వర్సా సీత, సోయం సీత, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి దళిత బంధు అందించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అర్హులైన దళితులకు దళిత బంధు పథకాన్ని అందించాలని క్రిష్టియన్‌లుగా చెలామని అవుతూ ఎస్సీ సర్టిఫికేట్‌లు తీసుకున్న వారికి అనర్హులుగా ప్రకటించాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల దళిత బంధు పథకం కోసం నిజమైన దళితులతో పాటు నకిలీ ఎస్సీ సర్టిఫికేట్‌లు తీసుకున్న బీసీసీకు చెందిన క్రిష్టియన్‌లు కూడా ధరఖాస్తు చేసుకున్నారని, ఉన్నతాధికారులు ధరఖాస్తులను పరిశీలించి నిజమైన దళితులకు పథకం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆ సంఘ సమావేశం మండల అధ్యక్షులు జెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన డబ్ల్యూ.ఎల్.రేగుబల్లిలో జరిగింది. ఈ సమావేశంలో జెట్టి వెంకటరాజు పాల్గొని మాట్లాడుతూ .. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని నిజమైన దళితులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వన్నాల రవి, తాళ్ళ ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు లీకేజీని అరికట్టారు

-ములకపాడులో భగీరథ నీళ్ళు

లీకేజీతో నిత్యం ప్రజల అవస్థలు

-365 రోజులు వర్షాకాలాన్ని

తలపించిన ములకపాడు సెంటర్

-ప్రజాప్రతినిధులు, ప్రజలు

ఆందోళనతో లీకేజీని అరికట్టిన

మిషన్‌భగీరథ సిబ్బంది

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



ఆ ప్రాంతం నిత్యం వర్షాకాలాన్ని తలపించి ఎక్కడలేని వర్షం ములకపాడులోనే పడుతుందా అనుకుంటూ అటువైపు ప్రయాణించే ప్రజలు, పాదచారులు నొచ్చుకుంటూ ప్రయాణించే సందర్భాలు ఎన్నో ఉన్నాయి. దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు సెంటర్ వద్ద ఆర్లగూడెం వైపు వెళ్ళే మిషన్‌భగీరథ పైపులైన్ ఎన్ని సార్లు రిపేర్లు చేసినా లీకేజీ అవుతుండడంతో 365 రోజులు ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ నీరు చేరి ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ములకపాడు నుండి మండల సరిహద్దు అయిన చెరుపల్లి వరకు వెళ్ళే మిషన్ భగీరథ పైపులైన్ వాల్ ములకపాడు సెంటర్‌లో ఉండడం వల్ల అటువైపు వెళ్ళే పైపులైన్ తరుచూ లీకేజీలకు గురై రహదారి బురదమయంగా మారుతుండేది. గత కొన్ని రోజులుగా ప్రజాప్రతినిధులు, ప్రజలు, సంబంధిత అధికారుల దృష్టికి పైపులీకేజీ విషయమై తీసుకువెళ్ళగా ఇటీవల మిషన్‌భగీరథ అధికారులు స్పందించి సిబ్బందితో గత రెండు రోజులుగా శ్రమించి లీకేజీని అరికట్టారు. తరుచూ పైపులైన్ లీకేజీ అవ్వడం వల్ల ఈ సారి పాత గొట్టాలను తీసివేసి కొత్త పైపులైన్ గొట్టాలను వేశారు. రెండు రోజులుగా శ్రమించి ఈ పైపులైన్ లీకేజీని అరికట్టారు. అలాగే ఆ లీకేజీ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా మంచినీటి బోరు ఉంది. నిత్యం అనేక మంది పాదచారులు ఆ మంచినీటి బోరు వద్ద దాహార్తిని తీర్చుకునేవారు. పైపులైన్ లీకేజీని అరికట్టే సమయంలో మంచినీటి బోరు అడ్డుగా ఉండడంతో మిషన్ భగీరథ సిబ్బంది శ్రమించి లీకేజీని అరికట్టారు.

**-మంచినీటి బోరుకు మరమ్మత్తులు చేపట్టాలి**

ఎన్నో సంవత్సరాలుగా ములకపాడు సెంటర్‌లో ఉన్న మంచినీటి బోరును మరమ్మత్తులు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు. ఇటీవల ములకపాడు నుండి చెరుపల్లి వరకు రహదారిని వెడల్పు చేయడంతో మంచినీటి బోరు మట్టిలో కూరుకుపోయింది. మంచినీటి బోరు హ్యాండిల్‌ను పైకి నిర్మించి ప్రజల దాహార్తిని తీర్చాలని ఆ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు. సంబంధిత విషయమై ఎంపీడీవో జీ.ముత్యాలరావును ప్రభాతవార్త వివరణ కోరగా ములకపాడు సెంటర్‌లో ఉన్న మంచినీటిబోరుకు పూర్తి మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాయని ఆయన తెలిపారు.

## సోందె వీరయ్యకు పరామర్శ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న ఆదివాసీ ఉద్యమ నాయకుడు సోంది వీరయ్యను సీపీఐ పార్టీ నాయకుడు, ఆదివాసీ సంఘ నాయకుడు కుంజా శ్రీనివాస్ సోమవారం పరామర్శించాడు. ఈ సందర్భంగా సోందె వీరయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని ఆదివాసీ ప్రజలకు సేవా చేయాలంటూ ఆకాంక్షించారు. అలాగే దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామానికి చెందిన కొమరం బాలకృష్ణ, ఆరోగ్యం క్షీణించడంతో హైద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాలకృష్ణను కూడా కుంజా శ్రీనివాసరావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇద్దరూ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## స్పాట్ అడ్మిషన్స్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

టీఎస్ ఆర్ఎస్, జెసి బాలికల బూర్గంపాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ నందు సీట్లకు ఈ నెల ఆరో తేదీన బూర్గంపహడ్ బాలికల గురుకలం నందు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునని ప్రిన్సిపాల్ ఏ.రాజ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి నందు 6,5 జిపిఎస్ మరియు ఆ పైన అభ్యర్థులు వారి ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయించబడునని తెలియజేశారు. కావున ఆసక్తి గల ఉమ్మడి జిల్లా అభ్యర్థులు స్పాట్ కౌన్సిలింగ్ హాజరు కాగలరని ఆమె పేర్కొన్నారు. గ్రూపులు ఎంపీసీ బీసీ బి1, ఓపెన్11, బీసీ ఈ 2, బైపిసి బిసిఏ 1, బిసి ఈ 2 ఉన్నాయని తెలిపారు.

## అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో తెలంగాణ గురుకుల సొసైటికి చెందిన తెలంగాణ స్టేట్ రెసిడెన్సియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను పిజిటి(భౌతికశాస్త్రం) పిజిటి (గణితం) టీజీటీసీ (ఆంగ్లం) సబ్జెక్టులో బోధించడానికి అర్హులైన అతిథి అధ్యాపకులు నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు టిఎస్ఆర్ ఎస్సీ జేసీ బూర్గంపహాడ్ ప్రిన్సిపల్ ఏ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు ఈ నెల ఆరవ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల తమ దరఖాస్తులు టీఎస్ఆర్ఎస్, జెసి బూర్గంపహాడ్ పాఠశాలలో సమర్పించాల్సిందిగా ప్రిన్సిపల్ సూచించారు. అభ్యర్థుల బోధన అనుభవం, అకాడమిక్ రికర్డు డెమో ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు మహిళ అభ్యర్థులు అధిక ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు.

## కార్పొరేట్ స్థాయిలో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు కిడ్నీ డయాలసిస్ మెషీన్ పాత కాంట్రాక్టు పూర్తి అవ్వడంతో డిసిడిసి హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కొత్త మెషిన్స్‌ని అందించారు. ఈ కొత్త మెషిన్‌ని ఏరియా ఆసుపత్రి సూపరెన్టెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్ఎంఒ డాక్టర్ రాజశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ.. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో కిడ్నీ డయాలసిస్ సేవలు, అందుబాటులో ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిడిసి సీనియర్ ఆపరేషన్ మేనేజర్ భాస్కర్, ఆపరేషనల్ రీజినల్ మేనేజర్ మహేష్, సెంటర్ మేనేజర్ అనూష, యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీమద్భాగవత సప్తాహమహోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సోమవారం తేదీ నుండి 11వ తేదీ వరకు శ్రీమద్భాగవత సప్తాహము మహోత్సవ కార్యక్రమాలు చిత్రకూట మండలంలో అర్చకస్వాములు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ముందుగా సోమవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శ్రీమద్భాగవత పారాయణం భాగవత దశమ స్కంద హవనము, సాయంత్రం 5.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు శ్రీవిష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీమద్భాగవత ప్రవచన కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమాల నందు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా ఈ శ్రీమద్భాగవత సప్తాహమహోత్సవాలను 11వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు దేవస్థాన అర్చకస్వాములు తెలియజేశారు.

# చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు

## -ప్రేమతో ప్రజలతో మెలుగుతూ జీవనం సాగించాలి-'హిజ్రా'లకు మదిర సిఐ కౌన్సెలింగ్

మధిర,సెప్టెంబర్4(ప్రభాతవార్త

సమాజంలో ఎవరైనా చట్టవ్యతిరేక ప్రజలకు ఇబ్బందికర వ్యవహారాలకు పాల్పడితే చట్టపరిధిలో కఠిన చర్యలు తప్పవని మధిర సిఐ జె.వసంత్‌కుమార్ అన్నారు. సోమవారం తన కార్యాలయ ఆవరణలో మధిరపట్టణం,సర్కిల్ పరిధిలోని హిజ్రా(ట్రాన్స్ జెండర్)లతో కౌన్సిలింగ్‌తో కూడిన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యంగా కాని, వారి పట్ల అవమానకరరీతిలో కాని వ్యవహరించరాదని అన్నారు. వివాహాలు, శుభకార్యాలు, ఇతర వేడుకలు, కార్యక్రమాల సందర్భంగా గుంపులుగా వెళ్ళి వేడుకల వేదికల వద్ద ఇబ్బందులకు గురిచేయడం, బలవంతపు వసూళ్ళకు పాల్పడడం, అసభ్యంగా ప్రవర్తించడం



వంటి చర్యలకు పాల్పడవద్దని, ప్రేమతో వారి నుండి నగదుకాని, మరే ఇతర బహుమతులనైనా తీసుకోవడంలో తప్పులేదన్నారు. మధిర పట్టణంలోని రైల్వేస్టేషన్ పరిసరాలు, ట్రాక్‌ల ప్రాంతాల్లో, ఆత్కూర్ క్రాస్‌రోడ్, మాటూరు క్రాస్‌రోడ్, దెందుకూరు, బోనకల్ క్రాస్‌రోడ్ తదితర ప్రాంతాల్లో రాత్రివేళల్లో వాహనదారులను, ప్రయాణీకులను ఇబ్బందులకు గురిచేయడం, వ్యభిచార కార్యకలాపాలను కొనసాగించేలా ప్రోత్సహించడం వంటి చర్యలు మానుకోవాలని హిజ్రాలను ఆదేశించారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా ప్రజలకు కాని, వాహనదారులకు కాని, వర్తకవ్యాపారవర్గాలకు, వేడుకలను నిర్వహించుకునే వారికి కాని ఇబ్బందులు కలుగచేసినట్లు సమాచారం కాని ఫిర్యాదు కాని వస్తే సుమోటోగా కేసులను నమోదుచేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఆంధ్రాప్రాంతానికి చెందిన వారు, ఇతర ప్రాంతాలకు చెందిన ట్రాన్స్‌జెండర్‌ల వలన జరిగే ఇబ్బందులపై 100కు డయల్ చేసి ఫిర్యాదుచేయాలని సూచించారు. సమాజంలో ప్రత్యేకహోదా కలిగిన మీరు స్వయం ఉపాధితో పాటు ఇతర జీవనభృతికి మార్గాలను అనుసరించాలని సిఐ కోరారు. ఈకౌన్సిలింగ్‌లో మధిర ప్రాంతంలో ఉన్న 24మంది ట్రాన్స్‌జెండర్‌లలో 16మంది పాల్గొన్నారు.

# 15న జరిగే టీచర్స్ టెట్ పరీక్షకు సన్నద్ధం

## *-13 పరీక్షా కేంద్రాలలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 వరకు-మధ్యాహ్నం 2:30 నుండి 5 గంటల వరకు*

భువనగిరి ప్రభాతవార్త:

ఈనెల 15న జరిగే టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ టెట్ 2023 పరీక్షను పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు కాన్ఫరెన్సు హాలులో ఆయన టెట్ పరీక్ష ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈనెల 15వ తేదీ శుక్రవారం మొత్తం 13 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటల నుండి 12 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5 గంటల వరకు పేపర్ 2 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పేపర్ 1 సంబంధించి 2976 మంది, పేపర్ 2 సంబంధించి 2822 మంది హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలీసు శాఖ స్ట్రాంగ్ రూమ్, రూట్ ఆఫీసర్ల వెంట పరీక్ష మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లకు, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి 144 సెక్షన్ అమలు చేయాలని, అలాగే పరీక్షా సమయంలో జిరాక్సు కేంద్రాలను మూసివేయాలని, విద్యుత్ శాఖ పరీక్ష రోజున అన్ని పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, వైద్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద వైద్య, ఆరోగ్య సిబ్బందితో ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని, ఆర్టిసి సిబ్బంది పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు విద్యార్థులకు బస్సుల సౌకర్యం కల్పించాలని, భువనగిరి మున్సిపల్ కమీషనర్ పరీక్షా కేంద్రాలలో తాగునీటి సౌకర్యం, పారిశుధ్య సౌకర్యం కల్పించాలని, ట్రెజరీ అధికారి స్ట్రాంగ్ రూములో పరీక్ష మెటీరియలన భద్రపరచాలని, అలాగే పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల ఏర్పాట్లు చేయాలని, ఛీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, డిపార్టుమెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లకు పరీక్ష నిర్వహణపై తగిన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కరరావు, అసిస్టెంట్ పోలీసు కమీషనర్ ఎస్.వెంకటరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, ఎస్‌డిసి నాగలక్ష్మి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి, ఆర్డీసి డిఎం శ్రీనివాస్ గౌడ్, ట్రాన్స్పోర్టు అధికారి రఘుబాబు, విద్యుత్ శాఖ ఎడిఈ సత్యప్రకాష్, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మోహన్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, విద్యాశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మోత్కూరు ప్రభాతవార్త:

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల శాఖ, మండల బిఆర్ఎస్ యుటిఎఫ్, పిఆర్‌టియు టిఎస్ సంయుక్త నిర్వహణలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగు సెప్టెంబర్ 2023న మోత్కూర్‌లోని లక్ష్మీనరసింహ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు స్వచ్ఛంద సేవలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. యుటిఎఫ్ గత 15 ఏల్లుగా రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేయడం అభినందించదగ విషయం అన్నారు. ఉపాధ్యాయులు సామాజిక సేవలో పాలుపంచుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఉపాధ్యాయులంతా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు రక్షించేందుకు ముందు నిలవాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్, పిఆర్డియు సంఘ ప్రతినిధులను ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ జి.లక్ష్మీ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు రక్తదానం చేయడంలో గవర్నర్తో అవార్డులు అందుకున్నారని, భవిష్యత్తులో వారి తోడ్పాటు ఎప్పటికి అందించాలని కోరారు. స్వచ్ఛంద సేవలో ఉపాధ్యాయులు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ పురపాలిక చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మెగారెడ్డి, తహసిల్దారన రాంప్రసాద్, ఎంపీడీఓ పి.మనోహర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ మోత్కూరు మండల శాఖ అధ్యక్షుడు ఓ.సత్యనాథ్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు మంగేష్, కోశాధికారి బుస రవి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాధరి కిషోర్ విస్తృత పర్యటన

మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూరు పురపాలక సంఘ పరిధిలో తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గాధరి కిషోర్‌కుమార్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. టీయుఎఫ్ఐడీసీ ద్వారా మంజూరైన రూ.4కోట్లతో రోడ్డు వెడల్పు, బిటి రోడ్డు నిర్మాణం, రూ.4కోట్లతో మంజూరైన మున్సిపల్ ఆఫీసు బిల్డింగ్, రూ.2కోట్లతో మంజూరైన దోభి ఘాట్‌ల నిర్మాణ పనులకు తుంగతుర్తి నియోజవకర్గ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనరసింహ రెడ్డి, జెడ్పీటిసి గోరిపల్లి శారద సంతోష్‌రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, డీఈ మనోహర, ఏఈ సురేష్, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నిపోయిన రమేష్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఎంపీపీ పుష్పక లక్ష్మి, ఆనందమ్మ, బిఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు దబ్బేటి శైలజ, మండల మహిళా అధ్యక్షురాలు మల్లము అనిత, కట్ట ఇంద్రజ్యోతి, దాసరి తిరుమలేశు, కూరెళ్ళ పరమేశు, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులకు భూమిపూజ



మధిర,సెప్టెంబర్4(ప్రభాతవార్త

మధిర మున్సిపాలిటీ పరిధిలోని 4వవార్డు ఇల్లెందులపాడు గ్రామంలో రూ.50లక్షల అంచనాతో కొత్తగా చేపట్టనున్న సిసిరోడ్డు నిర్మాణాల పనులకు సోమవారం ఛైర్‌పర్సన్ మొండితోకలత భూమిపూజ చేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటి అభివృద్ధికి గాను ప్రత్యేకంగా రూ.30కోట్ల నిధులను మంజూరుచేసిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆమె, మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత చర్యలతో పాటు అన్ని వార్డుల్లో అంతర్గత రహదారుల నిర్మాణాలు, మౌళికసదుపాయాలు, భవనాల నిర్మాణాలను చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఈకార్యక్రమంలో కమీషనర్ రమాదేవి,ఎఇ నరేష్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మొండితోక జయాకర్,రంగిశెట్టికోటేశ్వరరావు, గ్రామకమిటి నాయకులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి సిఎం కేసిఆర్:కమలరాజు



ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 04

ముఖ్యమంత్రి కేసిఆర్ పేదల పక్షపాతి అని జడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. సోమవారం బోనకల్ గ్రామానికి చెందిన 8 మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం బాగోలేక, ఆస్పత్రిలో బిల్లులు కట్టలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థికంగా సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పేదల పక్షపాతిగా పని చేస్తున్న కేసిఆర్‌కు ప్రతిఒక్కరు రుణపడి ఉండాలని కోరారు.

తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించిన బోనకల్ బిఆర్ఎస్ గ్రామ కమిటీకి, ప్రత్యేక చొరవ తీసుకున్న మండల మాజీ జడ్పీటిసి బానోత్ కొండకు లబ్దిదారులు చెన్న రాజేశ్వరి, బానోతు దీప్ల, మరీదు వసంతరావు, గుగులోత్ మాన్య, భూక్యా నాగులు, గుడిమల్ల రేవతి, కోల మంగమ్మ, సత్తుపాటి ఉషారాణిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు మల్లిఖార్జునరావు, మధిర మార్కెట్ కమిటీ ఛైర్మన్ బంధం శ్రీనివాసరావు, రైతు కమిటీ కన్వీనర్ వేమూరి ప్రసాద్, నాయకులు పారా ప్రసాద్, తన్నీరు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## సుధా బ్యాంకు ఆధ్వర్యంలో రుణమేళా

*కోదాడ టౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

పట్టణంలోని సుధా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో సోమవారం రుణమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రుణమేళాలో ఇంటి మరమ్మత్తులకు, విస్తరణకై, చిరు వ్యాపారులకు, దుకాణదారులకు, చేతి, పని వృత్తిదారులకు వ్యాపార రుణాలు, అవసరాలకై తాకట్టు రుణాలు, టర్మ్ లోన్లు, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వనున్నట్లు బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, చైర్మన్ మీలా మహదేవ్, బ్యాంకు డైరెక్టర్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు, ఖాతాదారులు వినియోగించుకోవాలన్నారు.




## మహిళల రక్షణే షీటీమ్స్ ప్రధాన లక్ష్యం: ఎస్పీ

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త: మహిళలు, యువతులు బాలికలు ఆకతాయిల వల్ల కానీ మరే విధమైన వేదింపుల వల్ల కానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లైతే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ వినీత్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని అన్నారు. విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, ఎవరైనా లైంగిక వేదింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీటీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని అన్నారు. నేరుగా సంప్రదించలేని వారు 8712682131 నంబర్‌కు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## యూనియన్ వివాదంతో నిలిచిపోయిన లారీలు

- బొగ్గు రవాణాకు ఆటంకం


కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



లారీ యూనియన్‌లో ఏర్పడ్డ అంతర్గత కలహాలతో లారీలు నడవక బ్రతకడం కష్టంగా మారిందని కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయని తమకు న్యాయం చేయాలంటూ సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్‌లో ఉన్నటువంటి లారీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీస్‌లో సోమవారం లారీ ఓనర్లు వారి కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించారు. గత కొన్ని రోజులుగా రెండు వర్గాల మధ్య జరుగుతున్న ఆదిపత్య పోరులో తాము నలిగి పోతున్నామని లారీలు నడవక కుటుంబాలను పోషించలేకపోగా లారీ కిస్తీలు, ఇన్సూరెన్స్‌లు చెల్లించలేకపోతున్నామంటూ ఫైనాన్స్ కంపెనీలు తమ లారీలను తీసుకెళ్తున్నారని ఒక వర్గం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి యూనియన్‌లోని ఒక వరనం వ్యక్తులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన లారీ డ్రైవర్లను బెదిరించి అక్కడ నుంచి వెళ్లిపోవాలని లేకుంటే అద్దాలు పగలకొడతామని ఇష్టమొచ్చినట్లు బూతులు తిట్టారని లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న సీఐ రమేష్‌బాబు ఇరుపక్షాలను పిలిపించి మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా ఆఫీస్ వద్ద ఎస్సై జుబేదాబేగం, ఎస్సై రామకృష్ణ, సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. దీంతో లారీలు నడవకపోవడంతో బొగ్గు రవాణాకు ఆటంకం ఏర్పడుతుంది.

## వనమా విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన ర్యాలీలో ఎంపీటీసీ

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వర రావును గెలిపించాలని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీని అందించాలని కాంక్షిస్తూ సోమవారం జరిగిన 500 కార్ల ర్యాలీలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ఈ ర్యాలీలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ రైతు సమన్వయ సమితి కన్వీనర్ వట్టికొండ సాంబశివరావు, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్‌పాషా, మహేష్, చిన్న, ఇక్బాల్, ఎంపీటీసీలు భూక్యా స్వాతి, తరాల రాంమూర్తి, బాబురావు, మానస, గణేష్, శకుంతల, వాణిరెడ్డి, అనసూయలు పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాలకు 5 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలి

-కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేసి ధర్నా చేసిన చర్ల మండల వరదబాధితులు




చర్ల ప్రభాతవార్త: భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కలెక్టర్ కార్యాలయాన్ని వరద బాధితుల పోరాట సంఘం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో చర్ల మండల ముంపు గ్రామాల వందలాది మంది ప్రజలు ముట్టడించడం జరిగింది. ఈ పోరాటానికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరద బాధితులు చేస్తున్న పోరాటం న్యాయమైనదని, కచ్చితంగా ఈ వరద బాధిత ప్రజలకి ఇంటి స్థలం ఇయాల్సిన బాధ్యత అధికారులపై ప్రభుత్వంపై ఉన్నది అని అన్నారు. కేసీఆర్



కూడా వరదల మయంలో వరద బాధితులని ఆదుకుంటానని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇస్తానని ఇల్లు నిర్మించేందుకు రూ.10లక్షలు కూడా కేటాయిస్తారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వరదబాధితులకు హామీ ఇచ్చేటప్పుడు ఎక్కడా కూడా ఫలానా కులం వారికే ఇంటి స్థలాలు ఇస్తామని, ఫలానా కులానికి చెందిన వరద బాధితుల సమస్యలు మాత్రమే పరిష్కరిస్తామని, ఎక్కడా చెప్పలేదు కానీ జిల్లా కలెక్టర్ అర్హత గల కులాలైన వరద బాధితులకు మాత్రమే ఇంటి స్థలాలు ఇచ్చేదానికి ప్రయత్నిస్తాం అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. వరదల సమయంలో కులాలకతీతంగా గ్రామాలకు కచ్చితంగా ముంపు ప్రాంతాలను ఎందుకు పరిశీలించారని, కులాలకు అతీతంగా వరద బాధితులను ఎందుకు పరిశీలించారని జిల్లా కలెక్టర్‌ని ప్రశ్నించారు. గోదావరి వరదకు కులంతో పనిలేదని, అన్ని కులాల ఇళ్లను, అన్ని కులాల గ్రామాలను తేడా లేకుండా ముంచుతుందన్న సంగతి భద్రాద్రికొత్తగూడెం కలెక్టర్‌కు తెలియదా అని అన్నారు. వెంటనే చర్ల మండలంలో కులంతో మతంతో ప్రాంతంతో సంబంధం లేకుండా వరదబాధితులైన ప్రతీ కుటుంబానికి 5 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. సుదూర ప్రాంతాల నుండి వందలాది మంది వరద బాధితులు వస్తే కనీసం వారి బాధ వినడానికి ఒక్క నిమిషం కూడా కలెక్టరు సమయం ఇవ్వకపోవడం దుర్మార్గం అని అన్నారు. ఆ మాత్రం దానికి ఎందుకు ఈ గ్రీవెన్స్ డేలు పెట్టడం అని మండిపడ్డారు. ప్రజలు బాధలు వినడానికి అధికారులకు ఓపిక సమయం లేనప్పుడు ప్రజాదర్బార్‌లు పెట్టడం మానెయ్యండని అన్నారు. ఎంతటి అధికారులైన ప్రజలకు పనిచెయ్యడానికనేది మరువద్దని అన్నారు. అనంతరం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ.. వరద బాధితులు పోరాటం చేస్తుంటే పోలీసులకు ఎందుకు అంత ఉలిక్కి పడుతున్నారని అన్నారు. చర్ల పోలీసులు వరదబాధితులు కలెక్టర్‌ని కలవడానికి వస్తున్న వాహనాలను ఆపించే ప్రయత్నాలు చేశారని, ప్రజలు కలెక్టరుని కలిస్తే పోలీసులకు వచ్చిన నొప్పి బాధ ఏమిటని ప్రశ్నించారు. చర్ల పోలీసువారు ఇలాంటి తప్పుడు పనులు మానుకోకపోతే ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకుంటారని, ఉన్న గౌరవాన్ని పోగొట్టుకుంటారని, ఈ పద్ధతి మానుకొని వరద బాధితులను నాయకులని వెంటాడటం మానుకోవాలని అన్నారు. అధికారులు వరద బాధిత ప్రజల సమస్యలని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో జరిగే పరిణామాలకు మీరే బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. కాబట్టి తక్షణమే ఈ సమస్యపై దృష్టి సారించాలని పరిష్కరించాలని అన్నారు. ఇంటి జాగాలు ఇచ్చేదాకా ప్రజలు మరింత పట్టుదలతో ముందుకు కొనసాగాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరద బాధిత పోరాట సంఘం అధ్యక్షులు కొండాచరణ్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కెచ్చెల కల్పన, ప్రజాపంద పార్టీ రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల నాయకులు ముద్దా భిక్షం, గోకినపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, నిమ్మల రాంబాబు, కొండా చరణ్, దాసరి సాయిబాబు, పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగెల శివప్రశాంత్, వరద బాధిత పోరాట సంఘం, నాయకులు కొండా కౌశిక్, బోడా సందీప్, కే.నాగరాజు, యం.దేవీ, యం.ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

**-హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్**

వరద బాధితులు వినతిపత్రం కలెక్టరుకు ఇచ్చిన అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.. సాధ్యాసాధ్యాలు పరిశీలించి గ్రామాలలో సర్వే జరిపి ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన వారికి తప్పకుండ న్యాయం చేస్తం అని హామీ ఇచ్చారు.

## భారీ ర్యాలీకి బీమా శ్రీధర్ ఘన స్వాగతం

కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని నాయకులగూడెం నుంచి ప్రధాన రహదారి వెంట పోస్టాఫీస్ సెంటర్, బస్టాండ్ సెంటర్, త్రీటౌన్ సెంటర్ నుంచి ఎంజీరోడ్ మీదుగా పాల్వంచ వరకు కొనసాగింది. సుమారు 500 కార్లతో జరిగిన ఈ భారీ ర్యాలీ కొత్తగూడెం త్రీ టౌన్ సెంటర్ రైల్వే స్టేషన్‌కు చేరుకోగానే బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బీమా శ్రీధర్ ఆధ్వర్యంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులకు ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ది పథకాలే గెలుపునకు మార్గాలని అన్నారు. మరోసారి కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టి మరలా సీఎం అవుతారని అన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని, బీఆర్ఎస్ వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరిస్తామన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా వాటిని ఎదురించి ప్రజాక్షేత్రంలో గెలుపొందడం ఖాయమని అన్నారు. రాష్ట్ర అధిష్టానం చెప్పిన విధంగా పనిచేస్తామని చెప్పారు.



## కేసీఆర్‌తో భేటీ అయిన ఉద్యమకారుడు తాళ్లూరి

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి వెంకటేశ్వరరావు చాలా కాలం తర్వాత ఎట్టకేలకు ప్రగతి భవన్‌లో అడుగుపెట్టారు. తనను కలవాల్సిందిగా సీఎం కేసీఆర్ ఇటీవల ఎమ్మెల్సీ తాతా మధు ద్వారా తాళ్లూరికి కబురు చేశారు. దీంతో తాళ్లూరి వెంకటేశ్వరరావు సోమవారం శ్రీనగర్ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌ను వెంటబెట్టుకొని ప్రగతి భవన్‌కు వెళ్లారు. అక్కడ తొలుత రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్‌ను కలిసి ఆయనతో మాట్లాడారు. అనంతరం సీఎం కేసీఆర్‌తో మాట్లాడారు. మున్సిపాలిటీ మురుగునీటి వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే రూ.50 లక్షలు నిధులు మంజూరు చేస్తూ సీఎం కేసీఆర్ కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

# దిమ్మెలు కట్టి అభివృద్ధి అంటే దిమ్మతిరిగే సమాధానం చెప్తారు

**- శిలాఫలకం లేని శంకుస్థాపనలు ఎవర్నీ మోసం చేయడానికి**

**- ఎమ్మెల్యే వనమాను కడిగిపారేసిన కామేష్**



*కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:* జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం మున్సిపాలిటీలో స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేస్తున్న అతిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ఆయన పర్యటించి శిలాఫలకం లేకుండా శంకుస్థాపన చేసిన దిమ్మెకు దండా వేసి నిరసన తెలిపారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే వనమా వనయవహార శైలిని చూస్తుంటే ఆయనకు మతి భ్రమించినట్లు ఉందని అన్నారు. వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నానని చెప్పుకునే ఆయన ఎన్ని కోట్ల నిధులతో ఏమేం పనులు జరుగుతున్నాయో శిలాఫలకంలో పొందుపర్చాల్సి ఉందని, ఇలా ఏ విధమైన సమాచారం లేకుండా నాలుగు రాళ్లతో దిమ్మెను కట్టి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేయడం ఏంటని ప్రశ్నించారు. కొత్తగూడెంలో జరిగే ప్రతీ అభివృద్ధి పనికి శిలాఫలకంలో ఖచ్చితంగా అందుకు తగ్గ సమాచారం ఉండాలని సూచించారు. ఇప్పటి నుంచి ఎన్నికలు జరిగే వరకు ఎమ్మెల్యే వనమాను విడిచి పెట్టేది లేదని స్పష్టం చేశారు. జరిగే ప్రతీ అభివృద్ధి పనులు తాలూకు వివరాలను తెలుసుకొని పోరాటాలు చేస్తామని, తూతూ మంత్రంగా ప్రజలను మభ్యపెట్టేందుకు శంకుస్థాపనలు చేస్తూ డబ్బులు దండుకుంటామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, శనిగరపు నిరంజన్ కుమార్, పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్, సిద్దంకి మల్లేష్‌లు పాల్గొన్నారు.




## అపరిచితుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:*



ఎవరైనా అపరిచితులు కనపడితే విద్యార్థులు వారి నుంచి మరింత అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో తమకు పరిచయం లేని వారితో ఎలాంటి చాటింగ్‌లు చేయవద్దని షీటీమ్ పోలీసులు సూచించారు. సోమవారం స్థానిక ఎస్ఆర్ డీజీ స్కూల్‌లో హ్యూమన్ ట్రాఫికింగ్‌పై అవగాహన కల్పించారు. బాలలను కిడ్నాప్‌లు చేసే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, ఎవరైనా అనుమానితులు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని అన్నారు. అనంతరం ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు.

## పెండింగ్ బిల్లులు వచ్చేంతవరకు కోడిగుడ్లు పెట్టం

*ములకలపల్లి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*



పెండింగ్‌లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు వచ్చేంతవరకు కోడిగుడ్లు వండి పెట్టమని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) మండల కార్యదర్శి దుర్గా వెంకటనర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు రూ.3వేల వేతనం ఇవ్వాలని, కోడిగుడ్లు మార్కెట్ ధర రూ.7 ఉండగా ప్రభుత్వం రూ.4 మాత్రమే ఇస్తుందని..ఎలా వండి పెట్టాలన్నారు. బడ్జెట్ పెంచకుండా పాత బడ్జెట్ కేటాయించి కొత్త మెనూ అమలుచేయాలని భోజన కార్మికులపై అధికారులు వత్తిడి తేవడం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే అంగన్‌వాడీ కేంద్రాలకు వేసేలా పాఠశాలలకు కోడిగుడ్లు వేయాలని, కాటన్ బట్టలు యూనిఫాంగా ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వంటపాత్రలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీత, క్రాంతి, తిరుపతమ్మ, వనిత, రమణ, నాగలక్ష్మి, కె.సుజాత, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సొమ్ము రైతులకు అందేలా చూడాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి హరీష్‌రావు**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:*



అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి తన్నీరు హరీస్‌రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేవాదాయశాఖా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలతో కలిసి మాట్లాడారు. సెప్టెంబర్ చివరి వరకు ప్రతీ రైతుకు నూతన రుణాలు అందేలా చూడాలని అన్నారు. వ్యవసాయ బ్యాంకర్లతో రుణమాఫీ సమస్యల కోసం గ్రీవెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలనానరు. ఆసరా పింఛన్ల బదిలీ సత్వరమే జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రియాంక ఆల, అదనపు కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన యువతకు ఓటుహక్కు కల్పనకు పెద్ద ఎత్తున స్వీప్ కార్యక్రమాలు: కలెక్టర్

*కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:* అర్హులైన యువతీ, యువకులకు ఓటుహక్కు కల్పనకు పెద్ద ఎత్తున స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం నుంచి స్వీప్ కార్యక్రమాలు నిర్వహణ, గృహలక్ష్మి పథక ధరఖాస్తులు విచారణ, జీవోనంబర్ 76 తదితర అంశాలపై తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండే యువతను లక్ష్యంగా చేసుకొని కళాశాలల్లో పెద్ద ఎత్తున స్వీప్ కార్యక్రమాలు నిర్వహణ, గృహలక్ష్మి పథక ధరఖాస్తులు విచారణ, జీవోనంబర్ 76 తదితర అంశాలపై తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తహసీల్దార్లు స్వీప్ కార్యక్రమాలు నిర్వహణకు కార్యాచరణ నివేదికలు సిద్ధం చేయాలని అన్నారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటుహక్కు పొందకుండా ఉండటానికి వీల్లేదని, మాస్ క్యాంపెయిన్లు నిర్వహిస్తూ రానున్న వారం రోజుల్లో నమోదులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు శిరీష, మంగీలాల్, ఎన్నికల విభాగం తహసీల్దార్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ప్రజావాణి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:* ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతీ ధరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు నిషిత పరిశీలన చేయాలని, ప్రతీ ధరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్ రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గర్భిణీ, బాలింతలకు పోషణపై అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:* పోషణమాస ఉత్సవాల్లో రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ, పాలిచ్చే తల్లులు, చిన్నారులను గుర్తించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఐడీవోసీని తన ఛాంబర్‌లో పోషనమాస గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ నెలలో షెడ్యూల్ ప్రకారం పోషణమాసం ఉత్సవాలను నిర్వహించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది షెడ్యూల్ ప్రకారం నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలు, పాలిచ్చే తల్లులు చిన్నారుల్లో తీవ్ర పోషణ, అతి తీవ్ర లోపంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో లెనీనా, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**-ఏఐటీయూసీ జిల్లా నేత మహ్మద్ యూసఫ్ డిమాండ్**

*ములకలపల్లి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*



అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే ప్రభుత్వం స్పందించాలని అంగన్‌వాడీ ఉద్యోగులతో కలిసి ఏఐటీయూసీ జిల్లా నేత మహ్మద్ యూసఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు తహశీల్దార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 70వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా బడుగు, బలహీనవర్గాలకు చెందిన వారని...45 ఏళ్ల నుంచి పేదప్రజలకు, గర్భిణులకు, చిన్నారులకు సేవలు అందిస్తున్నా ప్రభుత్వం కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, హెల్త్‌కార్డులు తదితర సౌకర్యాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం 10వ తేదీలోగా స్పందించకపోతే 11వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు శోభారాణి, పద్మ, పువ్వాళ్ల శ్రీలత, పసుపులేటి శివలక్ష్మి, బి.పద్మ, సావిత్రి, గరికే నాగరాణి, గంటా బీబీ, నాంచారి, సుజాత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్ ఇవ్వాలని వినతి

*జూలూరుపాడు, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:*



బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ కొత్తగూడెం అసెంబ్లీకి ఎమ్మెల్యే అభ్యర్థిగా లేదా ఖమ్మం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదినేని సతీష్ పాల్గొన్నారు.

# నేను మీ వాడిని... ఆశీర్వదించండి

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అందరికీ మేలు
- మీ ఇంటికి వచ్చా... నాకు ఓటు వేయండి
- హస్తం వస్తేనే అన్ని రకాల ప్రయోజనాలు
- ఎడవల్లికి బ్రహ్మరథం పట్టిన 18వ వార్డు ప్రజలు
- దిగ్విజయంగా గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం



**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:** "నేను మీ వాడిని... మీ ఇంట్లో ఓ మనిషిని... మీకు ఏ కష్టం వచ్చినా మీ వెన్నంటే ఉంటా... ఇన్ని సంవత్సరాలు అధికారం లేకపోయినా ప్రజల కోసం నిరంతరం పరితపించాను... నా రాజకీయ జీవితం మీ అందరికీ తెరిచిన పుస్తకం లాంటిదే... నేను ఎలాంటి దోపిడీలు, కబ్జాలు, రౌడీయిజం చేసే వాడిని కాదు... సామాన్యుడిలా మీ ముందుకొచ్చాను... ఈ సారి కాంగ్రెస్ పార్టీ నుంచి తానే పోటీ చేస్తున్నాను... తనను ఆశీర్వదించండి... ఈసారి అధికారం కాంగ్రెస్ పార్టీదే... మీకు ఎల్లప్పుడు తోడుగా ఉంటాను...నన్ను ఆశీర్వదించండి... మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి..." అంటూ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అభ్యర్థించారు... మున్సిపాలిటీ పరిధిలోని గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా 18 వార్డులో సోమవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ప్రజలు అడుగడుగునా ఎడవల్లికి బ్రహ్మరథం పట్టారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. మీలో ఒకడిలా ఉన్న తనకు మీ అలమూల్యమైన ఓట్లు వేసి ఆదరించాలని ఆయన అభ్యర్థించడంతో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షలు ఇస్తుందని, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షలు ఉచిత వైద్యం, ఇంటిలో ఇద్దరు వృద్ధులు ఉంటే వారికి రూ.5 వేలు పెన్షన్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఆడబిడ్డలకు రూ.500కే వంటగ్యాస్, అభయహస్తం చేయూత ప్రతీ నెలా పింఛన్ రూ.4 వేలు ఇస్తుందని, భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఆర్థిక సాయం చేస్తుందని, మహిళలకు పావలావడ్డీ రుణాలు, నిరుద్యోగుల భరోసా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, డిగ్రీ చదివిన విద్యార్థిని ఎలక్ట్రికల్ స్కూటర్, నిరుద్యోగులకు ప్రతీ సంవత్సరం బాబ్ క్యాలెండర్ ఇల అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అందరికీ న్యాయం జరుగుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని, కేవలం మాటలకే కానీ చేతల్లో సున్న ప్రజలందరూ కూడా ఎప్పుడూ ఎన్నికలు వస్తాయి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు, సిరంగి శ్రీనివాస్, కొప్పుల రమేష్, సుబ్బారెడ్డి, కలిపాక సత్యనారాయణ, శనగ లక్ష్మణ్, చారీ, సైమన్, పాంచాల నాగభూషణం, చంద్రగిరి సత్యనారాయణ, ఫక్రుద్దిన్, కూషాల్, నాగేంద్ర, కొమరయ్య, పవన్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.



## కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జీఎం పర్సనల్ బసవయ్య

**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:** కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జీఎం పర్సనల్ కే.బసవయ్య అందజేశారు. నిజాయతీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు. సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో కార్పోరేట్ ఏరియాలోని వివిధ డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తూ మెడికల్ ఇన్‌వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. సీఎం కేసీఆర్, సీఎండీ శ్రీధర్‌ల ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల్లో భాగంగా బి.విజయ్‌రాజ్, ఎండీ ఇస్మాయిల్, సందీప్, సంతోష్ కుమార్, సూర్యకుమార్‌లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎంలు సుశీల్‌కుమార్, జీవీ కిరణ్‌కుమార్, ప్రభాకర్, అజీజ్, స్వప్ననీల్, సింధుశ్రీలు పాల్గొన్నారు.

## 15 మంది ఈఅండ్‌ఎం అధికారుల బదిలీలు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో ఈఅండ్‌ఎం విభాగంలో పనిచేస్తున్న 15 మంది అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పోరేట్ టెక్నికల్ సర్వీసెస్‌లో ఏజీఎంగా ఉన్న మురళీకృష్ణను కార్పోరేట్ పర్చేజ్‌కు, కార్పోరేట్ సీడబ్ల్యూఎస్ ఏజీఎం వీవీ దుర్గాప్రసాద్‌ను కొత్తగూడెం ఏరియాకు, కార్పోరేట్ డబ్ల్యూ అండ్ ఈఎంలో ఏజీఎంగా ఉన్న బీడీ వరప్రసాద్‌ను కార్పోరేట్‌కు బదిలీ చేశారు. శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్ డీజీఎం చంద్రశేఖర్‌రెడ్డిని శ్రీరాంపూర్ ఏరియాకు, మందమర్రి ఏరియా వర్క్‌షాప్ డీజీఎం ఆర్‌వీ నరసింహారాజును ఇల్లెందుకు, భూపాలపల్లి ఏరియా వర్క్‌షాప్ డీజీఎం రామకృష్ణారెడ్డిని భూపాలపల్లికి ఏరియాకు, బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఓసీలో డీజీఎంగా ఉన్న జీవీ రాజాజిని ఆర్జీ2 ఏరియాకు, ఆర్జీ3 ఏరియా డీజీఎంగా ఉన్న ధూఫ్‌సింగ్‌ను ఆర్జీ3 సబ్ స్టేషన్‌కు, శ్రీరాంపూర్ ఆర్‌కే5 గ్రూప్‌లో డీజీఎంగా ఉన్న వీరన్నను బెల్లంపల్లి ఏరియాకు బదిలీ చేశారు. భూపాలపల్లి ఏరియా వర్క్‌షాప్‌లో డీజీఎంగా ఉన్న అరుణ్ ప్రసాద్‌ను శ్రీరాంపూర్ ఆర్5 గ్రూప్‌కు, మందమర్రి ఏరియా సబ్ స్టేషన్ ఎస్ఈ మస్కి నాగరాజ్ నాయక్‌ను అదే ఏరియాకు, కొత్తగూడెం ఏరియా జీకేవోసీలో ఎస్ఈగా ఉన్నషేక్ కరీముల్లాను ఏరియా ఆర్‌సీహెచ్‌పీకి, జైపూర్ ఎస్‌టీపీపీలో ఎస్ఈగా ఉన్న చంద్రలింగంను అండ్రియాలా లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు, మణుగూరు పీకేవోసీలో ఈఈగా ఉన్న కల్యాణ రామస్వరూప్‌ను కార్పోరేట్ పర్చేజ్‌కు, ఆర్జీ3 సబ్ స్టేషన్‌లో ఈఈగా ఉన్న భారత్ రెడ్డిని ఆర్జీ3 ఏరియాకు బదిలీ చేశారు.




## ప్రశాంతంగా పాలిటెక్నిక్ లెక్చరర్ పరీక్ష

**సుజాతనగర్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:** మండలంలోని వేపలగడ్డలో ఉన్న అబ్దుల కలాం ఇంజనీరింగ్ కళాశాలలో టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పాలిటెక్నిక్ లెక్చరర్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

టీసీఎస్ ఆధ్వర్యంలో రెండు సెక్షన్‌లలో నిర్వహించిన పరీక్షకు ఉదయం, మధ్యాహ్నం పరీక్షకు 130 మందికి 97 మంది హాజరు కాగా 33 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష సందర్భంగా ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సుజాతనగర్ ఎస్సై సోమేశ్వర్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11.30 గంటలనుంచి 12.30 గంటల వరకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు 08744-243666 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలు, ఫిర్యాదులను తెలుపుకోవచ్చని కోరారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు

**పాల్వంచ, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రకటించే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పాల్వంచలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ హిందీ డాక్టర్ టి.అరుణఖుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ బోటనీ డాక్టర్ పూర్ణచంద్రరావులు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పాల్వంచకు జాతీయ స్థాయిలో ఏ గ్రేడ్ సాధించడంలో విద్యార్థులకు ఉన్నతంగా తీరినచదిద్దడంలో వీరి సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వ అవార్డుకు ఎంపికయ్యారని సూచించారు.

## వనమా విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ

- ర్యాలీలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే వనమా విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. సుజాతనగర్ నుంచి పాల్వంచ పెద్దమ్మగుడి వరకు 500 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జిగా పదవి తీసుకున్న తర్వాత మొట్టమొదటి సారిగా కొత్తగూడెంకు వచ్చిన వద్దిరాజు రవిచంద్రకు ఘన స్వాగతం పలికారు. కొత్తగూడెం మొత్తం గులాబీ మయం అయింది. పోస్టాఫీస్ సెంటర్, త్రీ టౌన్ సెంటర్, పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మెల్యే వనమా, ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు భారీ గజమాలతో కార్యకర్తలు సత్కరించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ర్యాలీ సుమారు ఆరు గంటల వరకు జరిగింది. బంజారా నృత్యాలు, డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో భార్యీ మారుమ్రోగింది. నన్ను మరోసారి ఆశీర్వదించండి అంటూ ఎమ్మెల్యే వనమా అభ్యర్థించారు.



# సరికొత్త రికార్డుల నాందికి శ్రీ చైతన్య శ్రీకారం

**ఇంజనీరింగ్, పిజీ రంగంలోకి అడుగులు**

**ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే లక్ష్యం**

**మెట్రో నగరాలకు దీటుగా నాణ్యమైన విద్యా బోధన**

**శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభోత్సవ వేడుకల్లో చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్**




**ఖమ్మం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**
సరికొత్త రికార్డుల నాందికి శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల శ్రీకారం చుట్టిందని తెలంగాణ రాష్ట్ర శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు లో కిడ్స్ కళాశాలను రూపుమాపుతూ నూతనంగా శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, రీసెర్చ్ సెంటర్ సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మొదటి విద్యా సంవత్సరం విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థ స్కూల్ స్థాయి నుంచి అంచలంచలుగా ఎదుగుతూ నేడు ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ, పీజీ కళాశాల స్థాయికి ఎదగడంసంతోషదాయకమన్నారు. తమ విద్యా సంస్థలు ఆలోచనలతో విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన విద్యను అందిస్తూ వారిని ఆర్థికంగా మెరుగుపరుచుకునేందుకు పునాదులు వేస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ వంటి మెట్రో స్థాయి నగరాలకు దీటుగా అత్యధిక పారితోషికం కలిగిన ప్లేస్మెంట్లను విద్యార్థులకు మార్గం చూపడమే లక్ష్యమన్నారు. తమ వేసే ప్రతి అడుగు ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా ఉంటుందని, అటువంటి ప్రేరణ తమ విద్యా సంస్థ కలిగిస్తుందిని వివరించారు. విద్యార్థులు కలలు కనే సుందర స్వప్నం, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా అన్ని విద్యాసంస్థలకు దీటుగా శ్రీ చేతన్య విద్యాసంస్థలు నెంబర్ వన్ స్థానంలో ఉండేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య మాట్లాడుతూ.. శ్రీ చైతన్య విద్యాసంస్థల పట్ల ప్రజలలో అసంచలమైన విశ్వాసం ఉండటం వల్ల తమ విద్యాసంస్థలు నేడు ఈ స్థాయికి వచ్చాయని, మీరు చూపే ఆధారభిమానాలు తమను మరింత ముందుకు నడిపించేందుకు దోహదపడుతాయని అన్నరు. ఇంజనీరింగ్ రంగంలో తమ మార్కు ఖచ్చితంగా ఉంటుందని రాష్ట్రంలోనే టాప్ పొజిషన్లో ఉండేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మల్లెంపాటి గీతిక మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు ఎదిగే రీతిలో బహుళ






ప్రాచుర్యం పొందిన కంపెనీలతో ఒప్పందం చేసుకుంటున్నామని, అందులో భాగంగా ఐ బి ఎం, సెస్కో, టాస్క్ వంటి ప్రతినిధులతో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి. కృష్ణమూర్తి, సీఈవో పుట్ట శ్రీనివాస్, పలువురు అధ్యాపక బృందం, విద్యర్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## వచ్చిన ఫిర్యాదులను, దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



వచ్చిన ఫిర్యాదులను, దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ అధికారుల సమక్షంలో సుదూర మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక్ష చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈరోజు వచ్చిన అర్జీలలో పోడు భూముల పట్టాలు ఇప్పించడం కొరకు, గిరిజన రైతుబంధు రుణాలు జమ చేయుట కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, ఒంటరి మహిళలకు జీవనోపాధి కల్పించుటకు కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు ఇప్పించడం కొరకు, గురుకులం కళాశాలలో ఇంటర్మీడియట్ సీటు ఇప్పించుట కొరకు, ఐదో తరగతిలో ప్రవేశాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పిచుక కొరకు, చేపల సొసైటీల ఏర్పాటు కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పొందడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాల వ్యాధులకు వైద్యం చేయించుకోడానికి ఆర్థిక సహాయం కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంగా పనిచేయుటకు అవకాశం కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించుకోవడానికి జీవన భృతి కల్పించుటకు కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనుల అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వార ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని ఆయన అన్నారు.



## విస్తృతంగా ఇంటింటికి ప్రచారం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
కేసీఆర్ పల్లె ప్రగతి బాటలో భాగంగా ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఇంటింటికి తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. సోమవారం సారపాక భాస్కర్ నగర్, గాంధీనగర్ పుల్లయ్య క్యాంపు, విజయనగర్ కాలనీ, ఎస్టీ కాలనీ ఏరియాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమల గురించి వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రలను అందజేస్తూ, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అంతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మి చైతన్య రెడ్డి, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వలదాసు సాలయ్య, మండల నాయకులు బిట్ట సాయిబాబా, చుక్కపల్లి బాలాజీ, భూక్య కృష్ణ, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ ఖాదర్, మండల విద్యార్థి నాయకులు బర్ల ప్రవీణ్కుమార్, టౌన్ పార్టీ వర్కింగ్ ప్రెసిడె, బాల శ్రీహరి, టౌన్ జనరల్ సెక్రటరీ తిరుపతి, ఏసోబు, రాయల నరేంద్ర, పంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపాల్లో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న హిజ్రాలను బైండోవర్

**-యాచకుల పేరుతో బలవంతంగా వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు**

**-శుభకార్యాలల్లో హల్చల్ చేస్తున్న హిజ్రాలకు త్రీ టౌన్ పోలీసుల కౌన్సిలింగ్**

**-హిజ్రాలు సమాజంలో గౌరవంగా బతకాలి, ప్రవర్తన మారకుంటే కఠిన చర్యలు తప్పవు**

**-హిజ్రాలు వేధిస్తే 100కు కాల్ చేయండి**

**-ఖమ్మం టౌన్ ఏసీపీ ఎస్వీ హరికృష్ణ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
శుభకార్యాల్లో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న నాలుగురు హిజ్రాలను తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ ఎస్వీ హరికృష్ణ తెలిపారు. ఖమ్మంతో పాటు ఇతర ముఖ్య పట్టణాలలో హిజ్రాలు దాడులకు దిగుతున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు అందుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ ఆదేశాల మేరకు ఖమ్మం టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో హిజ్రాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. శుభకార్యాలల్లో హిజ్రాలు చేస్తున్న వికృత చేష్టలపై దృష్టి పెట్టామని తెలిపారు. శుభకార్యాలకు వెళ్లే హిజ్రాలు అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేయడం, అందుకు నిరాకరిస్తే అసభ్యకర రీతిలో అక్కడే అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ, కుటుంబ సభ్యులు భయపడేలా చేసి కావాల్సిన డబ్బులు బలవంతంగా తీసుకొని వెళ్లిపోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా బస్టాండు, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్ళలో వ్యాపారులను, ప్రజలను బెదిరించడం, దౌర్జన్యాలు, భయభ్రంతులకు గురి చేస్తున్నారని, ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని అన్నారు. పెళ్లి మండపాలల్లో ఘర్షణపడి శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గోడలపై, ఫంక్షన్ హాల్ వద్ద వర్గాల పేర్లు రాసి బలవంతపు వసూళ్లకు దిగితే డయల్ 100కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. హిజ్రాలకు సహకరించి, ప్రోత్సహించే ఆటో డ్రైవర్లపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సమాజంలో హిజ్రాలు గౌరవంగా బతకాలని, ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ సీఐ సత్యనారాయణ పాల్గొన్నారు.




# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి 50 కుటుంబాలు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04 :**

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పినపాక మండలం మల్లారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాల వారు సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థంపుచ్చుకున్నారు. ప్రభుత్వ విప్ రేగా పార్టీలోచేరినవారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## 11వ వేజ్ బోర్డు ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ**

**బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04 :**



11వ వేజ్ బోర్డు ఏరియర్స్ వెంటనే చెల్లించాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఓసీ పిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. 11 వేజ్ బోర్డు ఏరియర్స్‌ను కోల్ ఇండియాలో చెల్లించారని సింగరేణి సంస్థ యాజమాన్యం మాత్రం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి సంస్థ యాజమాన్యం వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రామనర్సయ్య, సురేందర్, సందీప్, సాయి ప్రకాశ్, రవి, కోటి, సుధాకర్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన టెండర్లలో నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

**-మణుగూరు ఏరియా**

**ఎస్వోటూ జీఎంకు ఐఎఫ్‌టీయూ వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి పొరుగు సేవల నూతన టెండర్లలో నిర్వాసిత కుటుంబాలకు, స్థానికులకుఉపాధి కల్పించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఎస్వోటూ జీఎం కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాషా, మంగీలాల్, కాంతారావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల నిరహార దీక్ష

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04 :**



వృత్తిపరమైన హక్కులు సాధించుటకు కొరకు మణుగూరు పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో నిరహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్ణకారు వృత్తి సమస్యలు వెంటనే పరిష్కారించాలని, స్వర్ణకారుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలనే తదితర డిమాండ్స్‌తో రాష్ట్ర స్వర్ణ కారుల సంఘం పలుపు మేరకు ఒక్క రోజు నిరహార దీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్‌చారి, పవన్, సాయి, మోహన్, సత్యనారాయణ, వేణు,రమేష్, శ్రీను, అభిషేక్, శేఖర్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ

**- హస్తం పార్టీలోకి 50 కుటుంబాలు**

**-ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పాయం,**

**డీసీసీబీ అధ్యక్షులు తుళ్లూరి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04 :**



మణుగూరు మున్సిపాలిటీలో పినపాక మాజీఎమ్మెల్యేచ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యల ఆధ్వర్యంలో సోమవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బాగంగా శ్రీశ్రీనగర్, సుందరయ్యనగర్, వినాయకనగం, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతి గడపకు పాదయాత్రగా వెళ్లి హైదరాబాద్, వరంగల్, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ గురించి ప్రజలకు వివరించారు. తొలుత ఆయా గ్రామాల్లో ప్రజా సమస్యలు అనేక రకాల సమస్యలు వారి దృష్టికి తీసుకురావడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కారం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేన్స్‌కు ఆకర్షితులై ఆయా గ్రామాల్లో 50 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారు కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, వైస్ ఎంపీపీ కేవీరావు, బీరం సుధాకర్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు తప్పుడు వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**కరకగూడెం,ప్రభాతవార్త:**

కరకగూడెం మండలంలోని ఆర్ఎంపీలు తప్పుడు వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డాక్టర్ దుర్గ నరేష్ హెచ్చరించారు.సోమవారం మండల పరిధిలోని గ్రామీణ వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ,మలేరియా వంటి వ్యాధులకు ఆర్ఎంపీలు వైద్యం చేస్తూ విచ్చలవిడిగా యాంటి బయటిక్ మందులను రోగులకు ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆటువంటివారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఎలాంటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా ప్రాక్టీస్ చేస్తున్న కేంద్రాలను సీజ్ చేస్తామని తమకు ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయని అన్నారు.ప్రాథమిక వైద్యం వరకు పరిమితమయ్యేవారిని చూసిచూడనట్లు వ్యవహరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక,స్థానిక ఎస్ఐ రాజారాం మండలంలోని గ్రామీణవైద్యులు పాల్గొన్నారు.



## నేడు బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04 :**

ఈనెల 5న మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 8గంటలకు పినపాక నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు నియోజకవర్గం బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అన్ని మండలాల సోషల్ మీడియా అధ్యక్షులు, ముఖ్యమైన సోషల్ మీడియా వారియర్స్‌తో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరవుతారన్నారు. అన్ని మండలాల సోషల్ మీడియా వారియర్స్ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఇంటింటికి బీఆర్ఎస్

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04 :**



మణుగూరు మండల, పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి బీఆర్ఎస్ అనే కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పలు గ్రామాల్లో పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆగని పశువుల సంచారం

**-ఏమాత్రం ఏమరుపాటుగా వ్యవహరించినా**

**ప్రమాదానికి గురి కావల్సిందే**

**మణుగూరు రూరల్,సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి సురక్షాబస్టాండ్ నుండి ప్రభుత్వ వంద పడకల హాస్పటల్ వరకు పశువులు యథేచ్ఛగా సంచరి స్తున్నాయి. ప్రధానంగా సురక్షా బస్టాండ్ సెంటర్,తెలంగాణ చౌరస్తా,పెట్రోల్ బంక్,అంబేడ్కర్ సెంటర్,సాయిబాబా గుడి ప్రాంతాల్లో రాత్రి,పగలు తేడా లేకుండా రోడ్డుకు అడ్డంగా వీటి సంచారం సాగుతోంది. ఏమాత్రం ఏమరుపాటుగా వ్యవహరించినా ప్రమాదానికి గురి కావల్సిందే.. ఇప్పటికే పలు చోట్ల ప్రమాదాలు జరిగి మూగజీవాలు మృత్యువాత పడగా,పలువురు వాహనదారులు గాయాలతో ఆసుపత్రుల బాట పట్టారు. కొంతమంది ఆవులను,గేదెలు,ఆంబోతులను విచ్చలవిడిగా రోడ్డుపైకి కావాలనే వదిలేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పశువులను రోడ్లపై వదలకూడదంటూ హెచ్చరికలు జారీ చేసినా సంబంధిత యజమానుల్లో ఎటు వంటి మార్పు కనిపించడం లేదు. మూగజీవాల సంచారం వాహనదారులను బెంబేలెత్తిస్తోంది. ఆవులను రోడ్డు మీద వదిలేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా డీఎస్ నాగేశ్వరరావు

*కారేపల్లి, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త :*



సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల రేలకాయలపల్లిపాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయులుగా పనిచేస్తున్న డీఎన్ నాగేశ్వరరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా 2వ సారి ఎంపికైనారు. 07 ఫిబ్రవరి 1994న వారు గిరిజన సంక్షేమ శాఖలో మొదటి నియామకం పొంది ఏహెచ్ఎస్ ఇర్పులాపురం పాఠశాల ఎహెచ్ఎస్ రెలకాయలపల్లి డిప్యూటేషన్ పై 2సంవత్సరాలు ఏజీహెచ్ఎస్ గొల్లగూడెం పాఠవాలలో 29సంవత్సరాలు వారు సర్వీస్ పూర్తి చేసుకున్నారు. మన్య ప్రాంతంలో గిరిజన విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ, 100శాతం ఫలితాల సాధనలో వారి కృషి ప్రశంసనీయమైనది. విద్యార్థులను బావి బారత పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యార్థులు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. వారు బోధించే సబ్జెక్టులో 100శాతం ఫలితాలు సాధిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్టు ఆఫీసర్‌లచే ఏజన్సీ డీఈవో, డిప్యూటీ డైరెక్టర్ భద్రాచలం, ఖమ్మం వారిచే సన్మానాల, ప్రశంసలు పొందుతున్నారు. 2021-22 విద్యా సంవత్సరంలో ఎఫ్ఏసీ హెచ్ఎంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల కామేపల్లి నందు అదనపు బాధ్యతలు తీసుకొని 10వ తరగతి మొదటి సంవత్సరంలోనే 31మంది విద్యార్థులకు గాను 31మంది విద్యార్థులు పాసై ఖమ్మం జిల్లా ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలో 100శాతం ఫలితాలు సాధించిన ఏకైక పాఠశాల ఏజిహెచ్ఎస్ కామేపల్లి పాఠశాలను జిల్లా స్థాయిగా గుర్తింపు తీసుకురావడంలో వారి కృషి ప్రశంసనీయమైనది. అధికారులు ఇచ్చిన ఎన్‌రోల్‌మెంట్ మించి నూరు శాతం ఎన్‌రోల్‌మెంట్ చేయించి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలోనే వేకెన్సీ బోర్డు పెట్టినటువంటి పాఠశాలగా గుర్తింపు తీసుకువచ్చారు. విద్యార్థుల పట్ల ఆదరాభిమానాలు పొందుతున్నారు. వారు పనిచేసిన ప్రతి పాఠశాలలో అభివృద్ధి పట్ల తనదైన ముద్ర వేసుకున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా 2వ సారి, గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ భద్రాచలం నందు 2చోట్ల ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు, 4వ తరగతి ఉద్యోగులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థి, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## అభ్యర్థి ఎవరైనా పార్టీని గెలిపించాలి: దుర్గా ప్రసాద్



*కారేపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :*

గత 9సంవత్సరాలుగా తెలంగాన రాష్ట్రంలో పరిపాలన కొనసాగించిన టీఆర్ఎస్ పార్టీ విధానాలపై తిరగబడదామని ఆ పార్టీని తరిమి కొడదామని జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అద్యక్షతన బూత్ లెవల్ కాంగ్రెస్ ఏజెంట్ల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అద్యక్షులు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెష్ పార్టీ అదికారంలోనికి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్, సరూర్ నగర్ యూత్ డిక్టరేషన్ లతో పాటుగా దళిత, గిరిజన, ఆదివాసీ డిక్లరేషన్ అంశాలను గ్రామాల్లో విరివిగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధికి 5వేల మేజార్టీ పైగా లభించేలా కృషి చేయాలన్నారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెష్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు పోటీ చేసి ఏ అభ్యర్దిని ఖరారు చేసిన భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. 2023లో రాష్ట్రంలో కాంగ్రెష్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12వేల ఆర్దిక సహాయం అందజేస్తుందన్నారు.

రైతులకు నష్టం చేసే ధరణి పోర్టల్ రద్దు చేయడంతో పాటు పోడు భూములకు పట్టాల పంపిణీ చేస్తుందన్నారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు పావలావడ్డీ రుణాలు, చేయూత పథకం కింద వృద్దులు వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, రూ. 4వేలు పించన్ అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలగంగాధర్ తిలక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు డి సౌజన్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, కన్వీనర్ రమేష్, ఉమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, సురేంద్ర మునియార్, వాంకుడోత్ గోపాల్, బానోతు రాంమూర్తి, మండల ఎస్సీ సెల్ అద్యక్షులు మేదర వీరప్రతాప్‌తోని, నాగళ్ళ జగన్, వీరభద్రం, హర్షనాయక్, ఎస్కె అత్తర్ మజీద్ పాషా, తాజుద్దీన్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఏరియర్స్‌ను ఓకే దఫాలో చెల్లించాలి : ఎండీ నజీర్అహ్మద్



*ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త4:*

11వ వేతన ఒప్పందానికి సంబంధించిన ఏరియర్స్‌ను ఒకే దఫాలో చెల్లించాలని ఏఐటీయుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌బ్రాంచి కార్యదర్శి ఎండీ సజీర్ అహ్మద్ యాజమాన్యన్ని డిమాండ్ చేశారు.సోమవారం జేకే ఓసీలో నిర్వహంచిన పిట్ మీటింగ్‌లో అయన పాల్గోని మాట్లాడుతూ,సంస్థలకు వచ్చిన లాభాల వాటా పై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలన్నారు.కార్మికుడికి చేల్లించే ఏరియర్స్‌ను రెండు దఫాలుగా చెల్లించటంపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు.రాబోవు ఎన్నిల్లో లబ్ది పొందేందుకు రెండు ధఫాలుగా చెల్లించేందుకు కుట్ర చేస్తుందన్నారు.దీన్ని అడ్డుకేనేందుకు ఏఐటీయుసీ అధ్వర్యంలో అందోళన చేసేందుకు సిద్దంకాగా అడ్డుకునేందుకు యాజమాన్యం కుట్ర చేస్తుందన్నారు.ఈ సమావేశంలో డీప్యూటి కార్యదర్శి సారయ్య,నాగేశ్వరరావు,తిరమలరావు,సుందర్,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్‌రెడ్డి, నారయణ,లింగన్న,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అవసరానికి తగిన ఉత్పత్తి సాధించాలి : సీఎండీ శ్రీధర్



*ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త4:*

రోజు,రోజుకు రాష్టంలో బొగ్గు డిమాండ్ పెరిగిపోతుందని దీనికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి ,రవాణ అవసరమని సింగరేణి సీఎండీ శ్రీధర్‌బాబుఏరియా జీఎంలకు సూచించారు.సోమవారం హైద్రాబాద్‌లో నిర్వమించిన జీఎంల సమీక్ష సమావేశంలో బొగ్గు ఉత్పత్తి.రవాణ వంటి అంశాలపైనసూచనలు సలహాలు చేశారు.విద్యత్ అవసరాల పెరిగాయన్నారు.కచ్చితంగ ఈ సంవత్సరం చివరినాటికి నిర్ధ్యేశిత ఉత్పత్తిని సాధించాలన్నారు.కొన్ని ఏరియాలు బొగ్గు ఉత్పత్తిలో వెనకంజలో ఉన్నాయన్నారు.సమస్యలను గుర్తించి ఉత్పత్తి పై దృష్టి సారించాలన్నారు. 11వవేతనానికి సంబందించిన ఏరియర్స్ కార్మికుల ఆకౌంట్‌లో జమ చేయనున్నట్లు తెలిపారు.కార్మికులు వారికి చచ్చిన ధనాన్ని వృధా చేయకుండామంచి పనులకు వినియోగించుకోవాలన్నారు.ఈ సమావేశంలో డైరెక్టర్లు,జీఎంలు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేపల పంపిణీ కార్యక్రమంలో భాగంగా యాదగిరిగుట్ట మండల మల్లాపురం గ్రామంలో పెద్ద చెరువులో సోమవారం మత్స్యకారులు సహకార సంఘం ఆద్వర్యంలో సుమారు 150000 వేల చేపపిల్లలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ మల్లాపురం మత్స్యకారుల సంఘం పక్షాన మత్స్యకారుల సంఘం అధ్యక్షులు పుర్మా బాలయ్య కార్యదర్శి ఇండ్ల వెంకటేష్ చేతుల మీదుగా శాలువాలు కప్పి సన్మానించారు.ముఖ్య అతిథులుగా మత్స్యకారుల సంఘం జిల్లా చైర్మన్ పాశం సంజయ్‌బాబు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలుపుల హరినాథ్, కార్యదర్శి పల్లెపాటి బాలయ్య డిఎఫ్ఓ రాజారాం, ఫీల్డ్ ఆఫీసర్ రవి నాయక్, జిల్లా డైరెక్టర్లు బోయిని ఝాన్సీ, వాకిటి కృష్ణ, గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య, ఉప సర్పంచ్ పల్లెపాటి మాధవ్, వార్డు సభ్యులు జిన్న బాలరాజు, గుళ్లేని భాస్కర్, పాల సంఘం చైర్మన్ ఒగ్గు బిక్షపతి, గడసంతల శ్రీశైలం, గుజరాతి రాము, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుచ్చుల జహంగీర్, బరిగే మల్లేష్, కర్రె చంద్రశేఖర్, పిట్టల ఆంజనేయులు, బద్రి గోపాల్, పుచ్చుల మహేందర్, బరిగే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేరా మాటీ మేరా దేశ్ కార్యక్రమం

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

నరేంద్ర మోడీ సంకల్పించిన ఆజాదిక అమృత మహోత్సవంలో భాగంగా మేరా మాటీ మేరా దేశ్( నా దేశం నా మట్టి) దేశ రాజధానిలో నిర్వహించే అమృతవాటిక కోసం ప్రతి గ్రామం నుండి మట్టి సేకరణ కార్యక్రమం సంకల్పం తీసుకున్నారని, ఆత్మకూరు మండల కేంద్రంలో అంగడి ఆవరణంలో ఉన్న పోచమ్మ గుడి దగ్గర ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రారంభించిన ప్రోగ్రాం మండలి ఇంన్చార్జ్ బొట్టు అబ్బయ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్ దయ్యాల కుమారస్వామి, గజరాజు కాశీనాధ్, మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి, జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, మజ్జిగ నరేష్, లోడ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు: జెడ్పీ చైర్మన్ కోరం



*ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త4:*

పట్టణంలోని 24 వార్డుల్లో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం ప్రజల నుంచి అనేక సమస్యలు మా దృష్టికి తీసుకోని వచ్చినట్లు భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా జెడ్పీచైర్మన్ కోరం కనకయ్య తెలిపారు.సోమవారం వారి పార్టీ కార్యయలంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ,ప్రభుత్వ పథకాలు పేదలకు అందటం లేదన్నారు.ఫించన్లు,డబుల్‌బెడ్‌రూమ్,దళిత,బీసీ,మైనార్టీ బంధు వంటి పథకాలుఅర్హులైన ప్రజలకు అందటం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ఇందిర్మ ఇళ్ళు వచ్చాన్నారు.మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజలుసుబిక్షంగా ఉంటారన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఐదు వందలకు గ్యాస్ సిలెండర్,రైతు రుణ మాఫీ,అర్హులందరికి ఫించన్ వంటి పథకాలుఅమలు చేస్తామన్నారు.ఇదిఇలా ఉండగ గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంత చేసిన ప్రతి కాంగ్రెస్ నాయకుడు,కార్యకర్తకు, ప్రజలకుధన్యావాదాలు తెలిపారు.మరో రెండు,మూడు రోజుల్లో మండాలల్లో నిర్వహించే గడపగడపకు కార్యక్రమాఎన్ని విజయవంత చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు డానియల్,సైదులు, నాయకులు ,జాఫర్,కిషోర్,నందకిషర్,జీవీ భద్రం,మాదార్మ,నిర్మల,శారద, స్వరూప,మహబుబ్ పాల్గొన్నారు

## ఎంఎస్ఎంఈ భవన నిర్మాణానికి రూ.32 కోట్లు మంజూరు



*ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త4:*

యువతకు ఉపాధి,ఉద్యోగా అవకాశాలు కలిపించేందుకు అవసరమైన పరిశ్రమలను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే హరిప్రియ ఎంఎస్ఎంఈభవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరగా ఇందుకు అవసరమైన భవన నిర్మాణానికి రూ.32 కోట్ల రూపాయాలు మంజూరైనటఉ్ల బిఆర్ఎస్ సీనియర్‌నాయకుడు హరిసింగ్‌నాయక్ తెలిపారు.సోమవారం హైద్రాబాద్ నుంచచి వచ్చిన డిలైల్,టిస్కో నిర్మాణం బృంద పట్టణంలోని 20వార్డు పరిధిలో నిర్మించేఈ భవనానికి అవసరమైన నిర్మాణ స్థలాన్ని వారు పరిశీలించారు.భవన నిర్మాణానికి అనువైన స్థలం,రవాణా,విద్యుత్,తాగునీటి సౌకర్యం వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయాలేదని పరిశీలించారు.ప్రాంతాన్ని పరిశీలించిన బృంద సానుకులంగ స్పందిచారు.త్వరంలో ఇందుకు సంబంధించిన పనులను ప్రారంభించేందుకు టెండర్లు పిలుస్తామన్నారు.వారి వెంట వైస్ చైర్మన్ జానీ,సిలివేరి సత్యనారయణ,ఈశ్వర్,డిలైట్,టిస్కో బృంద తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు



దమ్మపేట ఏజెన్సీ,సెప్టెంబర్ 04, ప్రభాతవార్త: మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, మాజీ ఎంపిటీసీ పానుగంటి సత్యం లు సోమవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండలపరిధిలోని గండుగలపల్లిలోగల ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తుమ్మలతో పానుగంటి సత్యంకు మొదటి నుండి అనుబంధం ఉంది. తెలుగు దేశంపార్టీ స్థాపించిన నాటి నుండి సత్యం తుమ్మలతో కలిసి ప్రయాణించారు. పానుగంటి సత్యం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా, సర్పంచ్‌గా, ఎంపిటీసీగా పని చేసి తుమ్మల నాగేశ్వరరావుకు ముఖ్య అనుచరుడిగా గుర్తింపు పొందారు. కొద్ది కాలం సత్యం రాజకీయాలకు దూరంగా ఉన్నా ఈ మధ్య కాలంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తాటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌లో చేరడంతో ఆయన తోపాటు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. అలాగే మొదటి నుండి దమ్మపేట మండల కాంగ్రెస్‌లో కొనసాగుతూ మండల అధ్యక్షుడిగా, సర్పంచ్‌గా పనిచేసిన అత్తులూరి వెంకట రామారావు పనిచేయడం జరిగింది. అత్తులూరి, పానుగంటి సత్యంలు ఇద్దరు కలిసి కాంగ్రెస్‌లో ప్రయాణం చేస్తున్నారు. సోమవారం వీరిద్దరు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన నేపథ్యంలో తుమ్మల కాంగ్రెస్‌లో చేరతారనే ప్రజల ఊహా గానాలకు మరింత బలం చేకూరింది. గతంలో వీరిరువురు అశ్వారావుపేట నియోజకర్గంలో తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గెలుపుకు కృషి చేశారు. అలాగే అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలతో తత్సంబంధాలు కలిగి ఉన్న నాయకులు కావడంతో అశ్వారావుపేట నియోజకవర్గం మొదటి నుండి కాంగ్రెస్ బలంగా ఉండటంతో ఈ సారి కూడా రానున్న ఎన్నికలలో వీరి ప్రభావం మరింత కనబడుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని ప్రజలు వాపోతున్నారు. మాజీ మంత్రి తుమ్మల కాంగ్రెస్‌లో చేరితే అశ్వారావుపేట నియోజకవర్గంలో రాజకీయ సమీకరణ మారడం ఖాయమని పలువురు చర్చించుకుంటున్నారు.

## తుమ్మల వెంటే నేను

దమ్మపేట ఏజెన్సీ,సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకి, జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన సోయం వీరభద్రం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోయం వీరభద్రం మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్. రాజశేఖర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై కాంగ్రెస్‌లో కొనసాగి ఎంపిటీసీగా చేశానని, ఆయన మరణం తరువాత వైఎస్ఆర్ కమార్తె షర్మిలమ్మ స్థాపించిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా పని చేశానని, షర్మిలమ్మ పార్టీ స్తబ్దతగా ఉండటంలో జిల్లా అధ్యక్ష పదవికి, వైఎస్ఆర్ పార్టీకి రాజీనామా చేశానని, ఈ నేపథ్యంలో తుమ్మల నాగేశ్వరరావును కలిసి ఆయన ఆశీర్వాదంతో తుమ్మల ఏ పార్టీలో కొనసాగినా ఆయనవెంటేనడుస్తానని అన్నారు.

## గొల్ల కురుమల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

గుండాల, ప్రభాతవార్త : గుండాల మండలంలోని తుర్కల పాపురం, రంగాపురం, నూనెగూడెం గ్రామల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల సంక్షేమ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మండల ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండీ ఖలీల్ ప్రారంభించారు. మండలంలో వివిధ గ్రామాల్లో 30 యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన అన్ని పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, గొర్రెల పంపిణీ పథకం వల్ల గొల్ల కురుమల ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు ధార సైదులు, తుర్కలపాపురం సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, ఎంపీటీసీ కోర్స నరేష్, మార్కెట్ డైరెక్టర్ వంగూరి మల్లయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఒడపల్లి వెంకటేష్, రైతు కోఆర్డినేటర్ పురుగుల మచ్చగిరి, మండల పశు వైద్యాధికారులు డా. ప్రత్యూష, డా. యాకూబ్ గోపాలమిత్ర వంగూరి గోవింద్, లబ్ధిదారులు రైతులు పాల్గొన్నారు.

## మల్కారంలో ఎస్‌బిఐ పేపాయింట్ ఏర్పాటు



దమ్మపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్కారం గ్రామంలో ఎస్‌బిఐ పే పాయింట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పే పాయింట్‌ను సోమవారం జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్రామంలో ఎస్‌బిఐ వినియోగదారులు పే పాయింట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, సర్పంచ్ కునుసోత్ రూప్‌సింగ్, ఎంపిటిసి నాయుడు శ్రీను, ఎపిఎం నాగేశ్వరావు, సిసి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గాండ్లగూడెంలో పూజ ఇంటింటి ప్రచారం



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని గాండ్లగూడెం గ్రామంలో టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ పథకాలను, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ గురించి ప్రచారం చేశారు. అనంతరం ఆమె కార్యకర్తలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి అందరం కలిసికట్టుగా పోరాడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బూసి పాండురంగ, భూక్యా శోభన్‌బాబు, భూక్యా రాము, మాలోత్ వెంకటేష్, జరబ్లా బాలియ, హలావత్ కుమార్, ఎస్‌కె బషీర్, ఈడా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేటలో కోనేటిబజార్‌లో గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి తెల్లవారు జామునుండి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. భక్తులు పలువురు పాల్గొన్ని స్వామి వారికి ప్రత్యేక పూజలు, వివిధ ద్రవ్యాలతో అభిషేకాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## మరమ్మతులు చేపట్టాలని ఆదేశించిన ఎమ్మెల్యే

గుండాల ప్రభాతవార్త: గుండాల ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయిన గుండాల, నూనెగూడెం గ్రామాల మధ్య బిక్కేరు వాగులో కూలిపోయిన బ్రిడ్జికి మరమ్మతు పనులు చేపట్టాలంటూ స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని అధికారులు ఆదేశించారు. అందుకు అవసరమైన ప్రత్యేక నిధుల మంజూరు చేయడంతో స్థానిక ఇంజనీరింగ్ అధికారులు గత మూడు రోజులుగా దెబ్బతిన్న కల్వర్టు వద్దనే మకాం పెట్టి నాణ్యత ప్రమాణాలు లోపించకుండా వేగవంతంగా పనులు పూర్తి చేసేందుకు పర్యవేక్షణ చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ అధికారులు బ్రిడ్జిని పూర్తి చేసి ప్రజలు ఇబ్బందులు తొలగించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. బ్రిడ్జి నిర్మాణంతో పాటు గుండాల నూనె కూడా గ్రామాల మధ్య బిటి రోడ్డు రెన్యువల్ కోసం సుమారుగా ఒక కోటి 25లక్షల నిధులను ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి మంజూరు చేయించారు. ఇటీవల కురిసిన వర్షాలకు గండిపడ్డ కల్వర్టు పనులను పూర్తి చేసే పనిలో అధికారుల నిమగ్నం కావడంతో గుండాల–నూనెగూడెం గ్రామాల ప్రజానీకం ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.




## సమస్యలపై పివో ని కలిసిన జడ్పీటీసి పైడి



దమ్మపేటరూరల్,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : నియోజక వర్గ పరిధిలోని పలు సమస్యలపై ఐటిడిఏ పివో ప్రతీక్ జైన్ తో సోమవారం జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు గ్రీవెన్స్ డే లో కలిసి వినతి పత్రం సమర్పించారు. పలు అంశాలను ,సమస్యలను పివో దృష్టికి తీసుకువెళ్ళారు. గండుగులపల్లి, దురదపాడు,మొండివర్రె, నాగుపల్లి పంచాయితీలలో షుమారుగా 400 మంది రైతులకు పోడు పట్టాలు మంజూరైనప్పటికీ అవి పాస్ బుక్స్ రూపేణా అందకపోవడంపై వినతి పత్రంలో పేర్కొన్నారు. సాంకేతిక లోపం వలన బుక్స్ సరఫరా చేయలేక పోయామని ,వెంటనే మంజూరు చేయించి విధంగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ములకలపల్లి మండలంలో చౌటిగూడెం, మొగరాలగుప్ప పలు గ్రామాలలో కూడా పోడు భూముల పట్టాలు మంజూరు అయ్యి పాస్‌బుక్స్ అందలేదని తెలుపగా అవికూడా సక్రమంగా అందేలా కృషి చేస్తామన్నారు.అశ్వారావుపేట మండలంలో గిరి వికాస్ బోర్లు మంజూరు కాగా వాటికి విద్యుత్ లైన్లు లేక నిలిచిపోవడంతో వాటిపై విద్యుత్ శాఖ ఎడిని విచారణ చేశారు.వాటిని త్వరలోనే కార్యరూపం దాల్చేలా కృషి చేస్తానన్నారు. మండలంలోని బొల్లెగట్టు ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేనందున విద్యార్థులకు అసౌకర్యంగా ఉందని, నిర్మాణానికి అవసరమైన నిధులు కొరకు ప్రశ్నించగా వాటిని కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో అంకంపాలెం యంపిటిసి సోడెం మహాలక్ష్మీ, గంగరాజు తదితరులు ఉన్నారు.

## ఉసిర్లగూడెంలో పోషకాహార వారోత్సవాలు



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: మండలంలోని ఉసిర్లగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పౌష్టికాహార వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఆసుపాక సెక్టార్ పరిధిలో గల ఆ కేంద్రంలో గల గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ స్వరాజ్యం మాట్లాడుతూ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలన్నారు. పోషకాహార లోపాల వలన ఎత్తుకు దగ్గ బరువు ఉండరని, ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటాయని అన్నారు. కావున తక్కువ ఖర్చుతో మనకు అందుబాటులో ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి, ఎఎన్ఎం విజయలక్ష్మి, ఆయా సీతమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షునిగా భూపాల్ రెడ్డి

తుర్కపల్లి ప్రభాతవార్త: మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా విన్‌రెడ్డి భూపాల్‌రెడ్డిని నియమిస్తున్నట్లు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య తెలిపారు. సోమవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్య రెడ్డిలకు భూపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కర్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## -అందరికి అండగా ఉంటా -ఎవ్వరికి ఏ ఆపద ఉన్న సంప్రదించండి: హరిప్రియ

కామేపల్లి, ప్రభాతవార్త:
బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కర్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. మండలకేంద్రమైన కామేపల్లిలో సోమవారం ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో బిజెపి, సిపిఐ, టిడిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 95 కుటుంబాలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాబి కండువాలు కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన తాను చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిన 95 కుటుంబాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటానని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పని అయిపోయిందని వారి నాయకత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆ పార్టీలో ఉంటే అభివృద్ధి ఉండదని అందుకే అందరూ మూకుమ్మడిగా బిఆర్ఎస్‌లో చేరారన్నారు. కేసీఆర్ నాయకత్వన కేటీఆర్ మార్గనిర్దేశంలో ఇల్లందు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచామన్నారు. తామేవరిని విమర్శించాల్సిన అవసరం లేదని తాము చేస్తున్న అభివృద్ధి ప్రజలకు తెలుసని వారి కళ్ళముందే కనపడుతుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పరిస్థితి ఏంటి అనేది ఇల్లందు నియోజకవర్గంలో ఉన్న





ప్రతి ఒక్కరికి తెలుసని వారిని తిరస్కరించాడానికీ ప్రజలు కంకనబద్ధులై ఉన్నారని అన్నారు. గతపాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని ఇల్లందు నియోజకవర్గం తాను ఎమ్మెల్యే అయిన తర్వాత అభివృద్ధి చేశామని తెలిపారు. అందరికి అండగా ఉంటామని తాను సాదా సీదాగా ఉండే వ్యక్తినని ఎవ్వరికి ఏ ఆపద ఉన్న తనని సంప్రదించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కన్నమాల వెంకటేశ్వర్లు ( సిపిఐ ), మంచాల వెంకన్న ( కాంగ్రెస్), చిప్పలపల్లి పుల్లయ్య (టీడీపీ), మేదర సరిత ( బీజేపీ), శీలపాక శేషయ్య ( కాంగ్రెస్), మార్కపూడి రాంబాబు, బుట్టి నాగరాజు, మాగంటి సందీప్ వారి వారి అనుచరులతో 95 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, రైతు బంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ అంతోటి అచ్చయ్య, ఎంపీపీ బానోత్ సునీత, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, కొత్త లింగాల కోట మైసమ్మ దేవస్థానం చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, ఇల్లందు మార్కెట్ కమిటి మెంబర్ కేలోత్ భాస్కర్, మండల నాయకులు అజ్మీర రాందాస్, అజ్మీరా రాజు నాయక్, ముచ్చర్ల సర్పంచ్ జాయ్ లూసీ, గుడివాడ శ్రీనివాస్, అజ్మీర కుమార్, గండమాల రమేష్, ముప్పాల రాము, మేదర శ్రీను, ఏనూటి రామ నరసయ్య, కురం సుధాకర్, కాలంగి విజయరాజు, యనమల వినోద్, బియ్యని వినయ్, ఏర్పుల సుధాకర్, బొలేద్దుల రఘు, యన్నమాల కళ్యణ్, అంతోటి ప్రణయ్, ఏర్పుల విజయ్, సోమందుల ప్రశాంత్, కన్నమాల రాజు, రాయి కంటి నరసయ్య, కామ వెంకన్న, కన్నమాల ముత్తయ్య, బొందల వీరభద్రం, ఏనూటి పిచ్చయ్య, దోమల బాలశౌరి, మొంద్రు పుల్లయ్య స్వామి, ముంద్రు మురళి, మంద రామకృష్ణ, సోమందల పేరమ్మ, అంతోటి లలితమ్మ, జయమ్మ, యన్నమాల రాణి, యన్నమాల వసంత, శీలపాక ఇందిరా తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే మండల పరిధిలోని ఆర్‌కెపురం, ఊట్కూర్, ముచ్చర్ల, జాస్తిపల్లి, మద్దులపల్లి, జగన్నాథ్‌తండా తదితర గ్రామాల్లో కూడా పర్యటించడం జరిగింది.

# మల్లిబాబు యాదవ్‌ను పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు కాసాని

కామేపల్లి, ప్రభాతవార్త:
కామేపల్లి మండలం పండితాపురంలో డిసిసిబి డైరెక్టర్, జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్‌ను వారి స్వగృహంలో రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు కాసాని అయిలయ్య, జిల్లా అధ్యక్షులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తుషాకుల లింగయ్య సోమవారం పరామర్శించారు. అరెస్టై బెయిల్ పై విడుదలైన మల్లిబాబుయాదవ్‌ను వారు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ వర్గాల వారిని అణిచివేత



దృక్పథంతో ప్రభుత్వం నిర్భంధాలకు గురిచేస్తుందని, జిల్లాలోని బీసీ వర్గాలను చైతన్య పరుస్తున్నారని ఉక్రోషంతో మల్లి బాబు యాదవ్‌ను అధికార పార్టీ వారు అన్యాయంగా అరెస్టు చేయడమే కాకుండా వారి కుటుంబాలను కూడా ఇబ్బంది పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో బిసిలు అంతా ఏకం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల యాదవ సంఘం నాయకులు మేకల లింగయ్య, రవి, కల్లూరు మండల యాదవ సంఘం నాయకులు శ్రీరామ్‌కోటయ్య, వెంకట్, ఖమ్మం రూరల్ మండలం యాదవ సంఘం నాయకులు గొర్రెల సంఘం అధ్యక్షులు కుర్రి లింగయ్య, ఆవుల వలరాజు, జంగాల ఉపేందర్, రజంగాల రామారావు, జక్కుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి: కృష్ణ రాథోడ్

కారేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి జరగాలంటే బీజేపీ పార్టీతోనే సాధ్యపడుతుందని నియోజకవర్గ బీజేపీ నాయకులు భూక్యా కృష్ణ రాథోడ్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ..... తెలంగాణ యావత్తు నేడు బీజేపీ పార్టీ మొగ్గు చూపుతోందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. 9సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేవలం ప్రధాని నరేంద్రమోడీ ఫోటో కార్డుపై వస్తుందనే భ్రమతో రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్‌ని గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, దేశ ప్రజలందరూ బీజేపీ వైపు చూస్తున్నారని, బీజేపీతోనే ప్రజలందరికి న్యాయం చేకూరుతుందని అన్నారు. ప్రతి



గడపకు తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటున్నామని, ప్రజలు ఎవ్వరు కూడా తెలంగాణ రాష్ట్ర పరిపాలన పట్ల సుముఖంగా లేరన్నారు. కుటుంబ పాలనతో కుంటుపడిందని, తన స్వలాభమే లక్ష్యంగా పనిచేస్తూ వ్యవస్థను నీరు కారుస్తున్నారన్నారు. లక్షల్లో పోడు పట్టాలు ఇవ్వాల్సి ఉండగా వందల్లో పట్టాలు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని ఏద్దేవా చేశారు. దేశం కోసం ... దేశ ప్రజల కోసం పాటుపడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. కులానికో మతానికో సంబంధం లేకుండా దేశ ప్రజలు బాగుపడాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనఇసన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీఎం కేసీఆర్ ముచ్చటగా 3వ సారి సీఎం అవుతాననే భ్రమలో ఉన్నారనిప్రజల వ్యతిరేకత, తిరుగబాటుతో గద్దె దిగడం ఖాయమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాటోత్ మధునాయక్, బీజేపీ మండల నాయకుడు తురక నారాయణ, అనిల్, కోటి భరత్, శోభన్, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినికి మెడికల్ కళాశాలలో మెడికల్ సీటు



వైరా, సెప్టెంబర్04, ప్రభాతవార్త:
వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ బైపిసి చదివిన కుమారి సత్యలీనాకు భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ, అధ్యాపకులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో కుమారి సత్యలీనాకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మాట్లాడుతూ కుమారి సత్యలీనా బీద కుటుంబంలో చెందినప్పటికి కష్టపడి అధ్యాపకుల సహకారంతో ఉచిత మెడికల్ సీటు సాధించడం చాలా గొప్ప విషయమని, విద్యార్థులు అందరూ విద్యార్థిని సత్యలీనాను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సత్యలీనా మాట్లాడుతూ అధ్యాపకులు విలువైన సలహాలతో, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తన కృషితో సీటు సాధించానని విద్యార్థులు అందరూ అధ్యాపకులు చెప్పినట్లు చదవాలని కోరారు. విద్యార్థులందరూ కూడా కష్టపడి చదివి తమ చదువుల్లో విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ, అధ్యాపకులు బి.వీరభద్రరావు, జి.అనిల్‌కుమార్, పి.శ్రీనివాసరావు, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, కె.శ్రీకాంత్, షేక్ రోషన్‌బీ, ఎం.వెంకటముత్యం, సిహెచ్.మధు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు విజయభాయ్ పరామర్శ



కారేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :
కారేపల్లి మండలంలో సోమవారం వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోతు విజయాభాయి విస్తృత్తంగా పర్యటించారు. విశ్వనాధపల్లి బలునగర్ మాదారం గేట్ కారేపల్లి గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసి ధైర్యం చెప్పారు. మాదారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన వడ్డే దుర్గమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ..... రాబోయే కురుక్షేత్రంలో సోనియాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. తప్పకుండా మీ అందరికీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్యాల నాగేశ్వరరావు, మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి...

కారేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :
డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పెట్టుబడి కేసుల పాలైన సింరగేణి మండల పరిధిలోని వ్యక్తులకు సోమవారం నుంచి 9వ తేదీ వరకు నిర్వహించేలోక్ అదాలత్ లో కేసులు కొట్టివేయించుకునే అవకాశం ఉందని కారేపల్లి ఎస్సై రామారావు తెలిపారు. బ్రిత్ అనలైజర్ ద్వారా సుమారు రూ. వెయ్యి నుండి రూ. 2వేల రుసుము చెల్లించి కేసులు మాఫీ చేసుకోవచ్చని, ఈ ఒక్కసారి మాత్రమే అవకాశం ఉందని, మరల డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కేసుల పాలైన వ్యక్తులకు రూ. 10వేలు అపరాధ రుసుముతో పాటు 3నెలల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఖమ్మం జిల్లా కోర్టు కన్సల్టెంట్ ఆఫీసర్ నాగేశ్వరరావును సంప్రదిస్తే వివరాలు తెలుపుతారన్నారు. సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా చొరవ తీసుకొని అట్టి వ్యక్తులకు సమాచారాన్ని అందజేయవల్సిందిగా ఎస్సై తెలిపారు.

## మేమంతా.. మీ వెంటే..
### తుమ్మలను కలిసిన మండల నాయకులు



*తల్లాడ, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త*

రాజకీయాల్లో సుదీర్ఘ కాలం నుండి మీ వెంటే ఉంటున్నామని, మారిన పరిస్థితుల నేపథ్యంలో మీరు ఏ పార్టీలోకి వెళ్ళినా, మీ వెంటే కలిసి నడుస్తామని తల్లాడ మండల నాయకులు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి హామీ ఇచ్చారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, గండుగులపల్లి గ్రామంలో ఉన్న తుమ్మల నివాసానికి మండ లం నుండి ఆయన ప్రధాన అనుచరులు జక్కంపూడి కృష్ణమూర్తి ఆధ్వ ర్యంలో నాయకులు వెళ్ళి కలిశారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం నిరం తరం శ్రమించే మీకు పాలేరు టికెట్ ఇవ్వకపోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని, కొంత మంది మంత్రులు అభివృద్ధిలో నియోజకవర్గానికే పరిమితం కాగా, మీరు మాత్రం గతంలో ఉమ్మడి జిల్లా గిరిజన మండలాలు ఎక్కువగా ఉండగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో దుండేటి వీరారెడ్డి, దిరిశాల నరసింహారావు, పాసంగుల పాటి లక్ష్మీనారాయణ, వేమిశెట్టి నాగన్న, కొమ్మినేని వెంకటేశ్వర్లు, కోడూరి శ్రీను, గణేషుల రవి, సామినేని రామప్పారావు, తవిడిశెట్టి యుగంధర్, పోట్రు చిన్న దర్గయ్య, కోడూరి రాము, ఏరువ గోపాలరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఆపరేషన్ మేనేజర్‌గా దుర్గా ప్రసాద్ కు పదోన్నతి



*సత్తుపల్లి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్ కాస్టులో ఎస్ఓగా పని చేస్తున్న జి. దుర్గా ప్రసాద్‌కు ఆపరేషన్ మేనేజర్‌గా ఉన్నతాధికారులు పదోన్నతి కల్పించారు. ఏఐటియూసి నాయకులు దుర్గా ప్రసాద్‌ను సోమవారం కలిసి పుష్ప గుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సత్తుపల్లి ఏరియా అసిస్టెంట్ కార్యదర్శి సూర్య ప్రకాష్, ఏరియా బ్రాంచ్ జాయింట్ కార్య దర్శి భరణి, బ్రాంచ్ కోశాధికారి దమ్మలపాటి నర్సింహారావు , జేవీఆర్ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి బరిగెల శేఖర్, కిష్టారం ఓసీ ఫిట్ కార్యదర్శి కిషోర్ కుమార్, బ్రాంచ్ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి నాగేశ్వరరావు, ఇతర ఇంచార్జిలు సుధాకర్, మోతీలాల్, యాదయ్య శుభాకాంక్షలు తెలిపారు.

### స్వర్ణకార సంఘం ఒక్కరోజు నిరాహార దీక్ష

*భువనగిరి, ప్రభాతవార్త:*

జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్కరోజు నిరాహార దీక్షకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి హాజరై వారికి మద్దతు తెలియజేశారు. స్వర్ణకారులపై జరుగుతున్న పోలీస్ వేధింపులను అరికట్టాలని, ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న 5 మెన్ కమిటీ రిపోర్టును యధాతధాంగా అమలు చేయాలని, 50 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్క స్వర్ణకారునికి నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు.

## అంగన్‌వాడీలలో సైరన్



*కల్లూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త*

అంగన్‌వాడీ కేంద్రాలలో టీచర్లు, హెల్పర్లకు కనీస వేతన చట్టం అమలుచేయాలని, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 11వ తేది నుంచి నిరవధిక సమ్మెను చేస్తామని తహశీల్దార్ కార్యా లయంలో బాబ్జి ప్రసాద్‌కు సిడిపిఓ కార్యాలయంలో సూపరెండెంట్‌కు సోమవారం సమ్మె నోటీసును ఏఐటియూసి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్య క్షులు వేము రాంబాబు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ప్రేమాబాయి సమ్మె నోటీస్‌ను అందజేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, హెల్పర్లకు 10వ తరగతి పాస్ అయిన వారికి ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేయబోతున్నట్లు ప్రేమాబాయి తెలిపారు.

### రంగం బంజరలో లంబాడీల జెండా పండుగ



*తల్లాడ, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త*

లంబాడీల సంప్రదాయం ప్రకారం మండల పరిధిలోని రంగం బంజర గ్రామంలో సోమవారం జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్ తన నివాసం వద్ద లంబాడీల ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, లంబాడీల సాంప్రదాయం ప్రకారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించి, మేరమ్మ యాడికి పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, పాడి పశువులు ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మసోత్ రామ నాయక్, దాలీబాయి, బిక్యా నాయక్, పద్మాబాయి, శంకర్ నాయక్, చిన్నిబాయి, శీను నాయక్, బిబి బాయి, దశరథ్ నాయక్, శిల్పాబాయి, సైదా నాయక్, సింధు బాయి, హరినాయక్, కోటమ్మ బాయి, నవీన్ నాయక్, స్రవంతి బాయి, నాగేష్ నాయక్, స్వాతి బాయి, సింధు బాయి తదితరులు పాల్గొన్నారు.




## బిల్లులు రావు... వేతనాలు ఇవ్వరు..

**- వడ్డీలు, అప్పులలో కూరుకుపోయిన మధ్యాహ్న భోజన కార్మికులు**

*పెనుబల్లి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త*



సిఐటియు పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్, ఎంఈఓ కార్యాలయాల ముందు సోమవారం ధర్నా నిర్వహించి, ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించి, ఎంఈఓ సిహెచ్. వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత జులై నెలలో చేసిన టోకెన్ సమ్మె ప్రభావంతో రాష్ట్ర విద్యాశాఖామంత్రి సబితా ఇంద్రారెడ్డి 15వ తేదీ నాడు ప్రెస్ మీట్ పెట్టి రూ. 3 వేలు వేతనం ఇస్తానని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు తెచ్చి పరిష్కారం చేస్తానని, రెండు మూడు రోజుల్లోనే అందరికి బిల్లులు సకాలంలో అందిస్తానని, నమ్మబలికి, ఎంత వరకు బిల్లులు ఇవ్వటం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని, వంట సామాగ్రి, షెడ్ల నిర్మాణం జరగటం లేదని, కోడిగుడ్డు ధరలో బడ్జెట్‌కు అనుకూలంగా ధరలు పెంచి బడ్జెట్‌ను కేటాయింపు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గాయం తిరుపతిరావు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షురాలు తేజావత్ ధనలక్ష్మి, యూనియన్ నాయకురాళ్ళు చావల నేలమ్మ, రాధమ్మ, దుర్గ,గరిడేపల్లి లక్ష్మి, రాములమ్మ, కె. మాణిక్యమ్మ, కె. సువర్ణ, నాగేశ్వరరావు,గంగా, కమల తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల స్వర్ణకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

*కల్లూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త*



విశ్వబ్రాహ్మణుల స్వర్ణకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షులు యర్రోజు బస్వాచారి, ఉపాధ్యక్షులు రామడగు పురుషోత్తమా చారి ఆధ్వర్యంలో సోమవారం కల్లూరు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వినుకొండ నాగేశ్వరరావు, ఆకోజ్ కృష్ణమాచారి, సంబోజు రవి పాల్గొన్నారు.

### ఆర్డిఓ కార్యాలయంలో ప్రజావాణి



*కల్లూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త*

ప్రతి సోమవారం ప్రజా సమస్యలు వినేందుకు, సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఆర్డిఓ అశోక్ చక్రవర్తి ప్రజా సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుదారులు హాజరై తమ తమ దరఖాస్తులను కార్యాలయంలో సమర్పించారు.

## తుమ్మలకు మద్దతు తెలిపిన కిష్టారం బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు

*సత్తుపల్లి,సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పాలేరు టికెట్టు ముఖ్యమంత్రి కేసీఆర్ తుమ్మలకు కేటాయించకుండా పక్కన పెట్టడంతో తుమ్మల ఆ పార్టీ పట్ల కొంత నిరాశక్తత అసహనంతో ఉంటూ వస్తున్నారు. పాలేరు టికెట్టు ఆశించిన భంగపడటంతో ఆయన అనుచరులు, అభిమా నులు బీఆర్ఎస్ పార్టీని వ్యతిరేకిస్తూ తుమ్మలకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా, బీఆర్ఎస్ బలోపేతం చేయడంలో కీలక పాత్రను పోషించిన తుమ్మల కు పార్టీ టికెట్టు ఇవ్వకుండా పక్కన పెట్టడంతో ఆ పార్టీ శ్రేణులు, అనుచరులు, అభిమానులు తీవ్ర ఆగ్ర హాన్ని వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి తుమ్మల స్వగ్రామమైన గండుగులపల్లిలోగల ఆయన స్వగృహానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అభిమానులు, అనుచరులు గత వారం రోజుల నుండి వందలాది మంది



ఆయనను స్వయంగా కలుస్తూ మద్దతు పలుకుతూ వస్తున్నారు. సోమవారం సత్తుపల్లి మండల, కిష్టారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆయన అ భిమానులు తుమ్మల స్వగృహానికి వెళ్లి మద్దతు పలుకుతూ కాంగ్రెస్ పార్టీకి రావాలని ఆహ్వానిస్తూ మేమంతా మీ వెంటే ఉంటామ హామీ ఇచ్చారు. తుమ్మలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిపి జేష్ట అప్పారావు, ములకలపాటి విష్ణు వర్ధన్‌రావు, చిలుకుర్తి మోహన్‌రెడ్డి, జువ్వాజి అప్పారావు, ఐఎన్‌టియూసి సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, సర్పంచ్, ఉప సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, కొలపనేని ధనుంజయ్, ఐఎన్‌టియూసీ సెంట్రల్ కమిటీ కార్యదర్శి రావి నాగేశ్వరరావు, తుమ్మల అభిమానులు, అనుచరులు, ప్రముఖులు కలిసి తాము మీ వెంటే ప్రయాణం చేస్తామని అన్నారు. అనంతరం కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావును మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు శాలువాతో సన్మా నించారు. అప్పారావు తండ్రి స్వర్గీయ మోహన రావుతో ఆనాడు మంచి తత్సంబంధాలు ఉన్నాయని, ఆయన తనయుడిగా మంచి పేరు తెచ్చుకోవాలని అప్పారావును ఆశీర్వదించారు.



## గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ



అశ్వాపురం,సెప్టెంబర్04,ప్రభాతవార్త.

ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు సోమవారం మండలంలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. అశ్వాపురం, మొండికుంట, మల్లెలమడుగు, నెల్లిపాకబంజర గ్రామపంచాయతీలలో ఎస్‌డిఎఫ్ నిధులు 1.20కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 24సీసీ రోడ్లను ప్రారంభించారు. ఆనందాపురం పంచాయతీలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆరుగురు గొల్ల కురుమలకు మంజూరైన రెండవవిడుత గొర్రెలను పంపిణి చేశారు. 20లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న తురుములగూడెం నూతన పంచాయతీ కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను బాధితులకు పంపిణీ ఛేశారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మూడో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, సర్పంచులు బానోత్ శారద, మర్రి మల్లారెడ్డి, కోడి కృష్ణవేణి, గొర్రెముచ్చు వెంకటరమణ, ఎంపీటీసీలు కందుల దుర్గాభవాని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తహశీల్దార్ ఎం రమాదేవి పాల్గొన్నారు.



## సమ్మెనోటీసు అందజేసిన అంగన్‌వాడీ ఉద్యోగులు

అశ్వాపురం,సెప్టెంబర్04,ప్రభాతవార్త.

ఈ నెల 11నుండి అంగన్‌వాడీ కేంద్రాలలో పనిచేసే ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటామని తెలుపుతూ సోమవారం సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎం రమాదేవికి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోరం శ్రీలత మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో జరిగిన చర్చలలో 48సంవత్సరాలనుండి ఐసీడీఎస్‌లో సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్ 1లక్ష రూపాయలు, ఆయాకు 50వేల రూపాయలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించడంపట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లకు జీతం 26వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో మౌలికవసతులు కల్పించాలని పలు డిమాండ్లతో 11నుండి సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హంసవేణి, సాహితి, రమాదేవి, విజయలక్ష్మి, రాయల భారతి, కళావతి, సుశీల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి

తుర్కపల్లి ప్రభాతవార్త:

213 ప్రభుత్వ భూమిలో ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన స్మశాణ వాటిక ఉందని, ఈ స్థలంలో తాత ముత్తాతల నుండి చనిపోయిన వ్యక్తుల దహన సంస్కారాలు చేస్తూ స్మశాణ వాటిక స్థలాన్నికి హద్దులు పెట్టాలని కోరుకుంటున్నారు. భూమిని జీవో నెంబర్ 58, 59 అడ్డుపెట్టుకొని కొంతమంది వ్యక్తులు భూమిని రెగ్యులరైజేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, ఆ వ్యక్తులకు భూమి బదులైంపు చేయవద్దని కలెక్టర్‌కు సోమవారం మాల సామాజిక సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సర్వే నెంబర్‌లోని భూమి హైకోర్టులో కేసు ఓస్ నెంబర్(80/2018) పెండింగ్‌లో ఉందని, ఈ విషయంపై గతంలో పలుమార్లు రెవెన్యూ అధికారి దృష్టికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. పై విషయాన్ని పరిశీలించి సర్వే నెంబర్ 213లో భూములను రెగ్యులరైజేషన్ చేయకుండా నిలుపుదల చేసి నిరుపేద సామాజిక వర్గం చెందిన మాల

## పలు కుటుంబాలను పరామర్శించిన డిసిసిబి చైర్మన్



నేలకొండపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామంకు చెందిన మైసా సైదులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే సోమవారం డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మృతుడి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు మైసా సైదులు చిత్రపటం వద్ద పూలు జల్లి నివాళులు అర్పించారు. అలాగే, గ్రామంకు చెందిన మన్నె చిన్న పుల్లయ్య దశదిన కార్యక్రమంకు ఆయన హజరై మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు మన్నె చిన్న పుల్లయ్య చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, చేపల సొసైటీ అధ్యక్షుడు మైసా శంకర్, గొర్రెలు, మేకల సొసైటీ అధ్యక్షుడు కూరాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేయాలి



కామేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.హరిసింగ్ రాథోడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దారావత్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వాసు డిమాండ్ చేశారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం (టీడబ్ల్యుటీయు-టీఎస్) రాష్ట్ర నాయకులు డీఎస్ఎస్ భవన్ మాసాబ్ ట్యాంక్ హైదరాబాద్‌లో గల ట్రైబల్ వెల్ఫేర్ కమిషనరేట్ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ (ఎడి) సర్వేశ్వరరెడ్డిని సోమవారం కలిసి ఈ మేరకు లిఖితపూర్వకంగా విన్నవించారు. సర్ప్లస్ ఉపాధ్యాయులను కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో డిప్లైమెంట్ పద్ధతి ద్వారా షిఫ్ట్ చేయాలని విజ్ఞాపన పత్రం అందజేశారు. దానిపై డీటీడబ్ల్యు అడిషనల్ డైరెక్టర్ స్పందిస్తూ జిల్లా పరిషత్ మండల పరిషత్ ఉపాధ్యాయుల గైడ్‌లైన్స్ తరహాలో ప్రభుత్వం ద్వారా త్వరగా విడుదల అయ్యే విధంగా ప్రయత్నం చేస్తున్నామని, అలాగే పీజీ హెడ్‌మాస్టర్ జోనల్, మల్టీ జోనల్ విషయమై ప్రభుత్వానికి ఫైల్ పంపడం జరిగిందన్నారు. 1,2 రోజుల్లో ఉత్తర్వులు (అమైన్ మెంట్) వెలువడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర టీడబ్ల్యుటీయు-టీఎస్ ప్రతినిధుల బృందం, బి శంకర్, డి నాగేశ్వరరావు, ఎంపీ నాయక్, మాలోత్ ప్రతాప్‌సింగ్, రాష్ట్ర కార్యదర్శి వడిత్య నారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. హనుమ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం హుండీ లెక్కింపు

కామేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం హుండీలను దేవాదాయ శాఖ ఖమ్మం విభాగం పరిశీలకులు ఆర్.సమత పర్యవేక్షణలో సోమవారం నిర్వహణాధికారి నల్లమోతు శేషయ్య, చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావుల సమక్షంలో లెక్కించారు. హుండీల ద్వారా రూ.20,119లు ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. కాగా (34) రోజులకు బహిరంగ వేలంపాటలో పాల్గొనటానికి ఎవ్వరు ముందుకు రానందున పాటలు వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు కాంతమ్మ, బొడ్డు సీతమ్మ, జూనియర్ అసిస్టెంట్ బడాటి వరప్రసాద్, అర్చకులు, సిబ్బంది, భక్తులు శ్రీకాంత్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి



నేలకొండపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

గ్రామాలలో విస్తృతంగా ప్రభలుతున్న జ్వరాలను నివారించేందుకు గాను ప్రభుత్వం వెంటనే వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని పివోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి టి.జాన్సీలక్ష్మి, పివైఎల్ జిల్లా కార్యదర్శి ఎస్‌వి రాకేష్ డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపల్లి నందు ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ), ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో ఆయా సంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాన్సీలక్ష్మి, ఎస్‌వి రాకేష్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఇద్దరు, ముగ్గురు చొప్పున వైరల్ ఫివర్‌లు, మోకాళ్ళు, శారీరక నొప్పులతో, తలనొప్పులతో భాదపడుతున్నారని వారు చెప్పారు. నేలకొండపల్లి లోని హస్పిటల్ నందు రోగులకు బెడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని వారు చెప్పారు. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపం కారణంగానే వైరల్ ఫీవర్‌లు వ్యాప్తి చెందుతున్నాయని వారు చెప్పారు. ప్రభలుతున్న జ్వరాలను వెంటనే నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ సమావేశంలో పివోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆవుల మంగతాయి, పివైఎల్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు బచ్చలకూరి శ్రీనివాసరావు, నేలకొండపల్లి, ముదిగొండ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రాయబారపు మధు, గాదె నర్సింహరావు, కంకణాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల స్వీపర్‌ల దీక్షలు



నేలకొండపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల పార్టుటైమ్ స్వీపర్‌లు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు సోమవారం నాటికి 71వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే.ఇమామ్‌ఖాదర్ మాట్లాడుతూ తాము ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించక పోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల లోని పార్టుటైమ్ స్వీపర్‌లను ఫుల్‌టైమ్ స్వీపర్‌లుగా మార్చాలని, కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలని, తొలగించిన స్వీపర్‌లను విధులలోకి తిరిగి తీసుకోవాలని, రూ.15లక్షలు ఇన్సురెన్స్ కల్పించాలని, స్వీపర్‌లకు చనిపోయిన రోజున దహన ఖర్చులకు గాను రూ.50వేలు ఇవ్వాలని, ఫెన్షన్ రూపంలో రూ.10,500 ఇవ్వాలని ఆయన కోరారు. స్వీపర్‌ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాల్య, నాయకులు రాములు, సుక్య, హుస్సేన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చందర్ గౌడ్ భూమి పూజ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు(ఎఎం) రాయిపెల్లి గ్రామంలో గౌడ జాతి రక్షకులు తాటి ఈత వన రక్షకులు శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవి దేవాలయ నిర్మాణం దాదాపు రూ.50లక్షల తోటి గుడి నిర్మాణం చేయదలచుకోవడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, గుడి చైర్మన్

# మీ సేవల సమస్యలు అధ్యయనం చేసి పరిష్కరిస్తాం

**- కొత్త సర్వీస్‌ల పునరుద్ధరణపై కూడా చర్యలు తీసుకుంటాం**

**- ఐటి శాఖ సెక్రటరీ జయేష్ రంజన్ హామి**

**- మీసేవ అసోసియేషన్ రాష్ట్ర నేతలు వెల్లడి**



**తల్లాడ, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త**

ఎన్నో యేళ్ళుగా మీ సేవల్లో పేరుకుపోయిన న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈఎస్‌డితో సంప్రదించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఐటి శాఖ సెక్రటరి జయేష్ రంజన్ హామి ఇచ్చారు. సోమవారం మీ సేవ అసోసియేషన్ రాష్ట్ర నేతలు బైరా శంకర్, దేవేందర్, మహ్మద్ అబ్దుల్ మోహిద్, గుట్టమీది రాములు, రాయల ఉదయ్‌కుమార్, ఆర్‌జె కాక, ముఖేష్, ఎర్రోళ్ళ బాలరాజ్ బృందం సెక్రటేరియట్‌లోని సెక్రటరీను కలిసి మీసేవపై ఉన్న సమస్యలపై చర్చించారు. గత వారం రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా మీ సేవ నిర్వాహకులు తమ సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్లకు వినతిపత్రాలు సమర్పిస్తున్న విషయాన్ని సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్ళారు. గత ఐదు సంవత్సరాల క్రితం మీ సేవ నిర్వాహకులకు ఇచ్చిన హామీలు నేటి వరకు అమలుచేయలేదని గతంలో ఉన్న సర్వీస్‌లను తొలగించటంతో మీ సేవ నిర్వాహకుల పరిస్థితి దయనీయంగా ఉందని, హెల్త్ ఇనూరెన్స్ సౌకర్యం లేకపోవడంతో అనేక మంది మృత్యువాతకు గురయ్యారని, మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా కమీషన్లు పెంచాలని కోరారు. స్పందించిన సెక్రటరీ మీ సేవల్లో కొత్త సర్వీస్‌లు ప్రతిపాదించమని కోరగా 1బి పహణీలను పునరుద్ధరించాలని, ధరణి ద్వారా ఇస్తున్న 1బి పహణిలను కోర్టులు, బ్యాంక్‌లు అంగీకరించటం లేదని, రూరల్ ఏరియాల్లో మీ సేవలకు ఉచితంగా నెట్ సౌకర్యం కల్పించాలని కోరగా, రూరల్ ఏరియాల్లో వచ్చే ఏడాది టి ఫైబర్ ద్వారా నామినేల్ రేట్‌పై నెట్‌సౌకర్యం కల్పిస్తామని హామి ఇచ్చారు. అలాగే కమీషన్ పెంపు, రేట్ల పెంపుదలపై అధ్యయనం చేసి ఈఎస్‌డితో చర్చించి త్వరలో జరిగే సమావేశంలో చర్యలు తీసుకుంటామని హామితో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ కూడా వంద శాతం అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు. ఈ సమస్యలన్నింటిపై సానుకూలంగా స్పందించిన సెక్రటరీకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

**2018లో ఇచ్చిన హామీ నెరవేర్చాలి..**

**ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జాజం శ్రీనివాసరావు..**




2018లో మీ సేవ నిర్వాహకుల కమీషన్ పెంచుతామని హామి ఇచ్చి నేటి వరకు కార్యరూపం దాల్చ లేదని, తక్షణం ఉన్నతాధికారులు కమీషన్ పెంచి, మీ సేవ నిర్వాహకులను ఆదుకోవాలని ఖమ్మం జిల్లా మీ సేవ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాజం శ్రీనివాసరావు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మీ సేవ నిర్వహణ మరింత జఠిలంగా మారిందని, ప్రజలకు అవసరమైన సర్వీస్‌లు లేకుండా పోయాయని, ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామిలను పరిష్కరించాలని జాజం డిమాండ్ చేశారు.

## వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తాం

**-పోలీసు కమిషనర్ విష్ణు ఎస్.వారియర్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవేన్స్ కార్యక్రమాన్ని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదులు వచ్చాయి. అదేవిధంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓ అధికారులకు ఆదేశించారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**భద్రాచలం ప్రభాతవార్త:**

జిల్లా కోర్టు భద్రాద్రికొత్తగూడెం వారి ఆదేశాల మేరకు ఈనెల 8న భద్రాచలం కోర్టు నందు లోక్ అదాలత్ నిర్వహించబడునని భద్రాచలం కోర్టు ఇంచార్జ్ జడ్జి ఎం.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుకి ఊహించని విధంగా రూ.100 మాత్రమే ఫైన్ వేయడం జరుగుతుందని,, అలాగే రాజీ పడదగిన కేసులు, చెక్కు బౌన్స్, శ్రీరామ్ సిటీ కేసులు, చిన్న చిన్న గొడవల కేసులు, భార్య భర్త కేసులు, కుటుంబ సమస్యల కేసులు, బీఎస్ఎన్ఎల్ కేసులు, బ్యాంక్ కేసులు వంటివి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరిత ఉపశమనం చేసుకోవాలని భద్రాచలం జడ్జీ వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# డాక్టర్ల నిర్లక్ష్యంతో మరో శిశువు మృతి

**- మాతాశిశు మార్గంలోనే మండల ఆరోగ్య కేంద్రం**

**- డాక్టర్లకు చెప్పినా పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు**

**- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**

**చండ్రుగొండ, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:**




రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య కేంద్రంలలోనే అన్ని వసతులు ఉన్నాయి.. ఆరోగ్య కేంద్రంలోని గర్భిణీలు డెలివరీలు చేయాలంటూ డాక్టర్ల నుంచి ఆశ వర్కర్ల వరకు ఒత్తిడితో స్థానిక ఆరోగ్య కేంద్రాల్లోనే గర్భిణీలు, ఆశాల సాయంతో ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాలకు వెళ్లగా అక్కడున్న డాక్టర్లు నరుసనలు పట్టించుకోకపోవడం, దానికి తోడు ఆశాలు మేము చెప్పిందే వినాలంటూ హుకుం జారీ చేస్తూ డాక్టర్లు అందుబాటులో ఉన్నా లేకపోయినా నర్సులతోనే డెలివరీలు చేయించడంతో గత కొన్ని నెలల నుంచి జిల్లాలో పలువురు శిశువులు మృత్యువాత పడుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల నిర్లక్ష్యానికి వరుసగా ఇద్దరు చిన్నారులు కళ్లు తెరవకముందే కాటికి పంపిన డాక్టర్లపై కలెక్టర్ కన్నెర్ర చేసి బాధ్యులను సస్పెండ్ చేసి మూడు రోజులు గడవకముందే అదే మార్గంలోనే మేము సైతం అంటూ చండ్రుగొండ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని సోమవారం అలాంటి ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.... చండ్రుగొండ మండలం బెండాలపాడు గ్రామానికి చెందిన పదం ప్రవీణ్ కుమార్ భార్య లావణ్య రెండో డెలివరీ కోసం ఆదివారం అదే గ్రామానికి చెందిన ఆశావర్కర్ సాయంతో స్థానిక ఆరోగ్య కేంద్రానికి మద్యాహ్నం మూడు గంటలకు చేరుకున్నారు. ఆ సమయంలో లావణ్యను వైద్య పరీక్షలు అందించిన డాక్టర్లు లావణ్య ఆరోగ్యం నిలకడగానే ఉందని, లోపల బేబీ కూడా బాగానే ఉన్నారు నార్మల్ డెలివరీ అవుతుంది కంగారు పడొద్దంటూ అభయం ఇచ్చిన డాక్టర్లు సోమవారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల సమయంలో బేబీ తలభాగం సగానికి పైగా వచ్చిన తర్వాత అనుభవం లేని నర్సులు తల్లి సహకరించడం లేదంటూ



బలవంతంగా బేబీని బయటికి లాగడంతో బాబు పుట్టి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు తెలుపుతూ కన్నీరు మున్నీరయ్యారు. ఇదిలా ఉండగా డెలివరీ సమయంలో డాక్టర్ లేకపోవడంతో కొత్తగూడెం రిఫర్ చేయాల్సిందిగా కాళ్లా వేళ్లా పడ్డా ససేమీరా రిఫర్ చేసేది లేదంటూ మేమే డెలివరీ చేస్తామంటూ చెప్పి ఈ దారుణానికి ఒడిగట్టారంటూ బోరున విలపించారు. మొదటి నుంచి చెస్తూనే ఉన్నామని, మొదటి డెలివరి బాబు పుట్టి చనిపోయాడని, రెండవ డెలివరీ అలాంటి పరిస్థితులు ఎదురవుతాయని కొత్తగూడెం వెళ్లేందుకు ప్రయత్నించగా గ్రామంలో ఉన్న ఆశా వర్కర్ బెదిరిస్తూ నేను చెప్పిన గవర్నమెంట్ హాస్పిటల్‌కే తీసుకెళ్లాలి లేకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు కానీ బర్త్ సర్టిఫికెట్ ఇవ్వమంటూ బెదిరించి ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇక్కడ డాక్టర్ల అందుబాటులో లేకపోవడంతో ఇప్పటికైనా కొత్తగూడెం రిఫర్ చేయాలినసందిగా బ్రతిమాలినా



పట్టించుకోకపోవడం వల్లనే మా బాబు మృతి చెందాడని, దీనికి కారణమైన ఆశావర్కర్‌తో పాటు డాక్టర్లు నర్సుల్ని అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విషయం తెలిసిన గ్రామ సర్పంచ్ బంధువులు హాస్పిటల్‌కు చేరుకొని కొద్దిసేపు ఆందోళన చేశారు. ముమ్మాటికి మీ నిర్లక్ష్యం వల్లనే బాబు మృతి చెందాడంటూ సర్పంచ్ సైతం డాక్టర్లను నిలదీశారు. ఇదిలా ఉండగా లావణ్య ఆరోగ్యం నిలకడగానే ఉన్నా ఘర్షణలు లేవనెత్తకుండా డాక్టర్లు ఆమె ఆరోగ్యం బాగా లేదంటూ హడావుడి చేసి కొత్తగూడెం తరలించి చేతులు దులుపుకున్నారరని బంధువులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఘటన ఏ ఆరోగ్య కేంద్రంలో గతంలో ఒక్కటి జరుగగా ఇది రెండవదిగా నమోదు కావడం మండలంలోని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం డెలివరీ కోసం వెళ్లాలంటే భయపడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బాబు మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**- నా బాబు మృతికి కారణం వారిపై చర్యలు తీసుకోవాలి : బాబు తండ్రి పద్దం ప్రవీణ్‌కుమార్**



నా బాబు మృతికి కారణం మొదట ఆశా వర్కర్‌తో పాటు డాక్టర్లు అంటూ ప్రవీణ్ తెలిపారు. అప్పటికే ఒక బాబుని కోల్పోయిన దు:ఖంలో ఉన్న మాకు రెండవ డెలివరీ కోసం కొత్తగూడెం వెళ్లేందుకు ప్రయత్నించగా ఆశా వర్కర్ అడ్డగించడంతో చేసేదేమీ లేక ఆమె చెప్పిన విధంగానే ఆరోగ్య కేంద్రానికి చేరుకోగా అక్కడ డాక్టర్లు సరిగా పట్టించుకోకపోవడంతో మరొక బాబుని కోల్పోయామని బోరున విలపించారు. నాలాగా ఎవరికీ జరగకుండా ఉండాలంటే నా బాబు మృతికి కారకులైన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ఇదే విషయమై డాక్టర్‌ని వివరణ కోరగా... లావణ్య ఆరోగ్య కేంద్రానికి డెలివరీ వచ్చిన సమయంలో ఆమె ఆరోగ్యంగానే ఉన్నారు. నార్మల్ డెలివరీ కోసం వేచి చూస్తున్న సమయంలో బేబీ సగభాగం బయటకు వచ్చిన సమయంలో తల్లి సడన్‌గా సహకరించకపోవడంతో ఈ ఘటన జరగడం దురదృష్టకరమంటూ తెలిపారు. అంతే తప్ప డాక్టర్ల న్లిక్ష్యం ఏమీ లేదు ఆమెను ఎప్పటికప్పుడు అబ్జర్వేషన్ చేస్తూ ఉంటేనే సోమవారం ఉదయం నార్మల్ అవుతున్న సమయంలో బేబీ మెడకు పేగు చుట్టుకోవడంతో మృతి చెంది ఉంటాడు అంటూ డాక్టర్ తనూజ వివరణ ఇచ్చారు.